

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States




వైద్య రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు "సుమన్ టీవీ డాక్టర్ అవార్డ్స్" అందుకుంటున్న డాక్టర్ కట్టా వెంకట్. -హైదరాబాద్, జూన్ 16 (వార్తాప్రభ) :

సంపుటి : 24 | సంచిక : 100 | ది.17-6-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సర్వం సిద్ధం

- 5 లక్షల మంది ఒకేచోట యోగా చేసేందుకు వేదికైన విశాఖ
- నాకు నచ్చిన నగరం విశాఖ... ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు
- యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి
- విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం
- విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు కావాలి
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఆర్కే బీచ్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్యమంత్రి
- అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష







**విశాఖపట్నం, జూన్ 16 (వార్తాప్రభ) :** ఈ నెల 21న విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించే ఈ కార్యక్రమానికి విశాఖపట్నం వేదికైందని అన్నారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేదికకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ గ్రౌండ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నేతలతో నోవాటెల్ లో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**నాకు నచ్చిన నగరం విశాఖ..** 'నేను ఎప్పుడూ ఇష్టపడే నగరం విశాఖపట్నం. ఇక్కడ ప్రశాంతత, సానుకూల వైఖరి, మంచికి సహకరించే మనస్తత్వం కలిగిన ప్రజలు ఉంటారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన సమయంలో వారం రోజుల పాటు విశాఖపట్నంలోనే ఉన్నాను. సంయమనంతో సమిష్టిగా ఉండి విపత్తును ఎదుర్కొందామని ప్రజలకు పిలుపునిచ్చా. ప్రజలందరినీ సాధారణ స్థితికి తీసుకొచ్చే వరకు కొన్ని నియమాలు పాటించాలని కోరితే అంతా పాటించారు. ఆసమయంలో దీపావళి పండుగ కూడా వచ్చింది. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లన్నీ ఎండిపోయాయి. అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి, పండుగ జరుపుకోండి కానీ క్రాకర్స్ కాల్చవద్దని ప్రజల్ని కోరాను. క్రాకర్స్ కాల్చకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో మెలిగారు.

**డిక్లరేషన్ ప్రకటిస్తాం...** 'నేను ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల్లో యోగా డేనే అత్యంత పెద్దది, గొప్పది. ఆరోగ్య రంగంలో పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ నెల 20న మాక్ ఈవెంట్ నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. విశాఖపట్నం యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయగలుగుతాయో డిక్లరేషన్ ద్వారా ప్రకటిస్తాం.

**గిన్నిస్ రికార్డు సాధిస్తాం..** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు విశాఖ అనువైన ప్రదేశం, మీరు చేయగలుగుతారని ప్రధాని మోదీ చెప్పగానే విజయవంతంగా చేస్తామని చెప్పా. యోగాను ప్రపంచమంతా జరుపుకునేలా ప్రధాని మోదీ కృషి చేశారు. 21వ తేదీన పౌరులు పాల్గొనేందుకు ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సుందర నగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చేయడం మన అదృష్టం. యోగా భవిష్యత్తులో అందరి జీవితంలో భాగం కావాలి. టెక్నాలజీ యుగంలో తీరికలేకుండా గడుపుతున్నాం. అందరిలో ఉండే ఆందోళన, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం. రాష్ట్రంలో యోగాంధ్ర థీమ్‌తో నెలరోజులపాటు కార్యక్రమం చేపట్టాం. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా నెల రోజులుగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష ప్రదేశాల్లో నిర్వహిస్తాం. 2 కోట్లమంది యోగా డేలో పాల్గొంటారు. ఇప్పటికే 2.17 కోట్లమంది పాల్గొంటామని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇస్తాం. గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నాం..తప్పకుండా సాధిస్తాం.

**విద్యార్థి దశనుంచే యోగా అలవాటు చేసుకోవాలి..** '9వ తరగతి పైన చదివే ప్రతి విద్యార్థి యోగా అలవాటు చేసుకోవాలి. మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం లేకుండా అందరూ భాగస్వాములు కావాలి. శిక్షకులు, డాక్టర్లను అందుబాటులో ఉంచుతాం. ప్రతి 100 మందికి ఒక మరుగుదొడ్డి ఏర్పాటు చేశాం. యోగా కార్యక్రమానికి వచ్చే వారికి వాహన సదుపాయం కల్పించాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చే అవకాశం ఉంది. 11 నేవీ షిప్పుల్లో యోగాసనాలు ఉంటాయి. ఏదైనా అనివార్య పరిస్థితులు ఏర్పడి ఆర్కే బీచ్‌లో ఆటంకం కలిగితే ప్రత్యామ్నాయంగా ఆంధ్రా యూనివర్సిటీలో కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 3.5 లక్షల మందికి యోగా మ్యాట్స్ సిద్ధం చేశాం. 5 లక్షల మందికి టీ షర్ట్స్ అందిస్తాం.

**వారసత్వ సంపద యోగా..** ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యమై ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రజల కోసం చేసే కార్యక్రమం. యోగా వారసత్వ సంపద. భావితరాలకు అప్పగించే బాధ్యత మనమంతా తీసుకోవాలి. ప్రస్తుతం ఏదైనా ఆరోగ్య సమస్యకు మెడిసిన్ వేసుకుంటున్నాం. తర్వాత దాని ప్రభావం శరీరంలో తప్పకుండా చూపిస్తుంది. యోగాకు కొంత సమయం కేటాయించి చేస్తే ఇంట్లో వారికి, సమాజానికి భారం కాకుండా ఆరోగ్యంగా ఉంటాం. అన్ని వర్గాలు, మతాలు, కులాలు, ప్రాంతాలు కలసి చేయాల్సిన కార్యక్రమం ఇది. దీనిద్వారా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తుంది. మా ప్రభుత్వం ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. 30 రోజుల కార్యక్రమం తర్వాత కూడా యోగా కార్యక్రమాలు కొనసాగించేలా ప్రయత్నిస్తాం.

**కలుషిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు..** 'బిల్ గేట్స్ ఫౌండేషన్ ఏపీ వైద్య రంగంలో సేవలందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం కుప్పంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాం.

# తెలంగాణ భవన్ కు పోలీసులు తాళం



**హైదరాబాద్,జూన్ 16 (వార్తాప్రభ) :** హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కు పోలీసులు తాళం వేశారు. కేటీఆర్ అరెస్టు వార్తల నేపథ్యంలో ఈ ఘటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఫార్ములా ఈ రేస్ కేసులో తెలంగాణ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు సోమవారం, జూన్ 16 న ఏసీబీ విచారణకు హాజరయ్యారు. హాజరు కావడానికి ముందు తెలంగాణ భవన్ కు చేరుకుని అక్కడ మీడియాతో మాట్లాడి అక్కడ నుంచే నేరుగా ఏసీబీ విచారణకు వెళ్లారు. తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడిన ఆయన ఆ సందర్భంగా ఈ ఫార్ములా రేస్ కేసులో తనను అరెస్టు చేసి జైలుకు పంపుతారని అన్నారు. ఆ తరువాత ఆయన ఏసీబీ విచారణకు వెళ్లారు.కేటీఆర్ తెలంగాణ భవన్ నుంచి బయటకు వెళ్లగానే పోలీసులు తెలంగాణ భవన్ కు తాళం వేశారు. దీనిపై బీఆర్ఎస్ శ్రేణులు మండి పడుతున్నాయి. ప్రజాస్వామ్యమా...? పోలీసు రాజ్యమా...? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పోలీసులు తెలంగాణ భవన్‌కు తాళం వేయడంతో పరిస్థితి ఉద్రిక్తతగా మారింది.అటు తెలంగాణ భవన్ సమీపంలోని నీలోఫర్ కేఫ్‌ను సైతం పోలీసులు మూయించి వేశారు. ఆ సమయానికి కేఫ్ లో ఉన్న వారిని బయటకు పంపించేసి ఆ తరువాత కేఫ్ ను మూయించివేశారు. తెలంగాణ భవన్ కు తాళం వేయడాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి అక్కడ నుంచి తరలించేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఏ క్షణంలోనైనా కేటీఆర్ ను అరెస్టు చేసే అవకాశం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# మత్స్యకారుల కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండ

- ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షలు పరిహారం ప్రకటన
- ప్రమాదాలు జరగకుండా మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం
- రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**విజయవాడ,జూన్ 16 (వార్తాప్రభ) :** జీవనభృతి కోసం సముద్రంలో చేపలు వేటకు వెళ్లిన ఇద్దరు మత్స్యకారులు కోనసీమ జిల్లా అంతర్వేది వద్ద బోటు నుంచి సముద్రంలోకి జారిపడి మృతిచెందిన కృష్ణాజిల్లా నాగాయిలంక మండలంకు చెందిన ఇద్దరు, నాగిడి రాము, గుల్లదామోదర గ్రామం, తమ్ము పోతురాజు, సంగమేశ్వర గ్రామానికి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి పరిహారాన్ని ప్రకటించారు . రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 5 లక్షలు, మత్స్యశాఖ నుంచి రూ. 5 లక్షలు పరిహారం, మొత్తంగా ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షలు అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. మృతుని కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, మత్స్యకారులకు ఎప్పటికి కప్పుడు తగిన సూచనలు, సలహాలు ఇచ్చి ప్రమాదాలు జరగకుండా తీసుకువాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించాలని మత్స్యశాఖ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలను స్వీకరించిన సి.హెచ్. ప్రియాంక



**హైదరాబాద్,జూన్ 16 (వార్తాప్రభ) :** సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ గా సి.హెచ్. ప్రియాంకా సోమవారం భాద్యతలు స్వీకరించారు. శాఖ స్పెషల్ కమీషనర్ గా ఉన్న డా. హరీష్ ను తెలంగాణ జెన్ కో ఎం.డి గా బదిలీచేసి మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీ గాఉన్న సి.హెచ్. ప్రియాంక ను సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఉదయం సచివాలయంలో డా, హరీష్ నుండి ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ తోపాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి. గా భాద్యతలను స్వీకరించారు. స్పెషల్ కమీషనర్ గా బాద్యతలు స్వీకరించిన ప్రియాంక కు సమాచార శాఖ, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎం.డి గా వెళ్లిన డా. హరీష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమీషనర్ గా భాద్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాలు, పనితీరుపై అధికారులతో సమీక్షించారు.

**మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో**

O.S. No: 244/2013 in E.P.No: 109/2020 in E.A. No : 198/2022
Between
1) కాగిత రవీంద్ర బాబు (Died)
2) మల్లికంటి రామకృష్ణ, S/o మత్తయ్య (Late)
R/o Sivalayam Street, సత్యనారాయణపురం, విజయవాడ-2
---------Petitioner's / DHR
And
తన్నీరు పాపారావు, S/o అద్దంకి R/o వై.ఎస్.ఆర్. జక్కంపూడి కాలనీ, బ్లాక్ నెం : 96, జి.ఎఫ్-1, విజయవాడ రూరల్

**ప్రకటన**

పై నెంబరు ఇ.పి.లో డిక్రీ హోల్డరు చనిపోయినందున డిక్రీ హోల్డర్ స్థానీయులుగా పిటిషనర్-II వ DHR డిక్రీ బాకీ వసువులు చేసుకునే నిమిత్తము వారసులుగా చేరిపించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసుకొని ఉన్నాము. సదరు పిటీషన్‌లో J.Dr కు ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల తెలుపుకునే నిమిత్తము 25-06-2025వ తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
**దాసు త్రివిక్రమ వ్యాస్**
పిటీషనరు తరపు న్యాయవాది
స్వామి స్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ-3
సెల్ : 9848207621
విజయవాడ
06-06-2025

**చెక్కులు, ప్రామిసరీ నోట్లు పోయినవి**

ఐడిబిఐ బ్యాంకు, రింగ్ రోడ్డు బ్రాంచి, విజయవాడ కార్యాలయం వారు కాకర్ల సంజయ్, తండ్రి : కాకర్ల శివ బాబు, డోర్ నెం.1-4/1-1, బల్లెం వారి వీధి, రామవరప్పాడు-521108, సెల్ నెం. 939366445 వారి పేర జారీ చేసిన చెక్కులు 469988, 469990, 470010, 385896, 385920, 385924, 585926, 585927, 385935 నుండి 385945, 289952, 289956, 289957, 289958, 289960, 289961, 289962, 289966, 289967, 289968, 289969, 289972, 289973, 289974, 289975తో పాటుగా **రెండు ప్రామిసరీ నోట్లు** తీసుకుని రామవరప్పాడు నుండి బస్సులో బ్యాంకుకు వస్తుండగా ఎక్కడో పోయినవి. వెంటనే పరిసర ప్రాంతాలలో వెదికినా దొరకలేదు. సదరు చెక్కులను, ప్రామిసరీ నోట్లు ఎవరికైనా దొరికిన ఎడల పై అడ్రస్సుకు అందజేయగలరు. అట్లు కాకుండా వాటిని దుర్వినియోగం చేసిన యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని యిందు మూలముగా తెలియజేయుచున్నాను.

**సెల్ నెం. 9393664445, 8367004231**

# రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త!

**హైదరాబాద్,జూన్ 16 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు శుభవార్తను అందించింది. రేపటి నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయనుంది. ఈ రోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి కూడా ముఖ్యమంత్రి చర్చించారు. జిల్లా నేతలతో ఇన్‌ఛార్జ్ మంత్రులు సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.

**వైద్య కళాశాలలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు..** రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలు పూర్తి స్థాయి వసతులతో సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న 34 వైద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల రాష్ట్రంలోని 26 వైద్య కళాశాలల్లో ఉన్న సౌకర్యాలపై జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రంలోని పలు మెడికల్ కళాశాలల్లో సదుపాయాల కొరత ఉందని గుర్తించిన జాతీయ వైద్య మండలి, ఈ విషయంపై వివరణ ఇచ్చేందుకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ)లను ఈ నెల 18న ఢిల్లీకి రావాలని ఆదేశించింది. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ కూడా వర్చువల్ విధానంలో ఈ సమావేశంలో పాల్గొనాలని స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కళాశాలల్లో క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేసి, నివేదిక సమర్పించడానికి అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.ఆయా కళాశాలల్లో అవసరమైన అన్ని వసతులను రాబోయే మూడేళ్లలో సమకూర్చాలని సీఎం స్పష్టం చేశారు.

# యోగాసనాలపట్ల యువతలో చైతన్యం రావాలి

- యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం
- యోగాభ్యసనకు రోజూ కొంత సమయాన్ని కేటాయించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూన్ 16 (వార్తాప్రభ) :** యువత నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతర యోగా ఎంతో దోహదపడుతుందని, శారీరక, మానసిక ఉల్లాసానికి యోగాసనాలు ఏకైక మార్గమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని జిల్లా రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ సభ్యులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జీవితంలో యోగాను భాగం చేసుకునేలా అన్ని వర్గాల ప్రజలను ప్రోత్సహించేందుకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా యువత నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు మానసిక ప్రశాంతత, పరిపూర్ణమైన ఆరోగ్యం ఎంతో అవసరమన్నారు. యోగాసనాల ద్వారానే ఇది సాధ్యపడుతుందన్న విషయాన్ని గుర్తెరిగి, ప్రతిరోజూ కొంత సమయాన్ని యోగాకు కేటాయించాలని సూచించారు. ఒక్కో యోగాసనంలో శరీరంలోని ఒక్కో భాగాన్ని క్రియాశీలం చేసేంత శక్తి దాగిఉందన్నారు. వాటిని ఆచరించడం ద్వారా యోగాలో మాధుర్యాన్ని తెలుసుకోగలుగుతారన్నారు. ప్రజల జీవితంలో యోగాను భాగం చేయడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమన్నారు. బీపీ, మధుమేహం, కుంగుబాటు వంటి జీవనశైలి సమస్యలు దరిచేరకుండా యోగాసనాలు సహాయపడతాయన్నారు. మానవతావాదంతో అనునిత్యం శ్రమించే రెడ్‌క్రాస్ సభ్యులు, వాలంటీర్లతో కలిసి యోగాసనాలను అభ్యసించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ డా. జి.సమరం మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని.. మనిషికి మహాభాగ్యమైన ఆరోగ్యాన్ని ప్రసాదించే యోగాను నేర్పించడం కూడా ఓ గొప్ప సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. ప్రభుత్వ చొరవను సద్వినియోగం చేసుకొని ప్రజలు తమ జీవితంలో యోగాను తప్పనిసరిగా భాగం చేసుకొని ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి, ఎన్‌సీసీ జిల్లా సమన్వయకర్త డా. కె.రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, యోగా ట్రైనర్ సత్యనారాయణ, యుగంధర్, రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షల్లో ఆకాష్ విద్యార్థులకు టాప్ ర్యాంకులు



**కాకినాడ, జూన్ 16 (వార్తాప్రభ) :** ఇటీవల విడుదలైన నీట్ 2025 ఫలితాల్లో వైద్య కోర్సుల్లో చేరేందుకు అర్హత సాధించిన ర్యాంకర్లను ఆకాష్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ మేరకు ఆకాష్ సంస్థ కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభలో బ్రాంచి మేనేజర్ సూర్య భాస్కర్,అకాడమిక్ హెడ్ మని శేఖర్, ఫణి కుమార్లు మాట్లాడారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది పోటీపడిన నీట్ 2025 ఫలితాలలో ఆకాశ్ విద్యార్థులు మొదటి 10లో 2,3,5,9,10 ర్యాంకులను కైవసం చేసుకున్నారని తెలిపారు.అదే విధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ ర్యాంకుగా ఆల్ ఇండియా ర్యాంక్ 297 నిఖిల్ సాయి కాకినాడ బ్రాంచికు చెందిన విద్యార్థిగా ఆకాష్ ప్రతిష్టను పెంపొందింప చేశాడని చెప్పారు. దాంతోపాటు కాకినాడకు చెందిన కర్రి లాస్య శ్రీరెడ్డి 982వ ర్యాంక్, అదే విధంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎం కునాల్ 479, రుత్విక్ జోష్ 557, తేజేశ్వర్ కృష్ణ మూర్తి 620వ ర్యాంకు సాధించినట్లు ప్రకటించారు. అలాగే కాకినాడ హర్షత 5513, తేజస్వి సత్య 6646, ఆరుని బెహరా 10420, దీప్తి సాయి 17838 ర్యాంక్లు పొందారు. ర్యాంకులు సాధించడం ద్వారా వివిధ మెడికల్ కళాశాలలో సీట్లు పొందేందుకు అర్హత సాధించారని వారు వెల్లడించారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను జ్ఞాపికలతో అభినందించారు. విద్యార్థుల పట్ల స్థాయి శ్రద్ధ చూపుతూ వారు ర్యాంకులు సాధించే దిశలో సిబ్బంది చేసిన కృషిని చీఫ్ అకాడమిక్ హెడ్,బిజినెస్ హెడ్ ధీరజ్ మిశ్రా, స్టేట్ హెడ్ ఆర్ వివిఎస్. నారాయణమూర్తి,సంస్థ ఫ్యాకల్టీ సభ్యులను అభినందించారు.

## ఉచిత మేరువ మట్టి అందించండి

- మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పిఎం వనజాక్షి రాజేష్



**విస్సన్నపేట,జూన్ 16 (వార్తాప్రభ) :** సొంత ఇంటి కలల సహకారానికి మేరవా మట్టి అవసరం ఎంతో ఉంటుందన్న సంగతి అందరికీ తెలిసిందేనని విస్సన్నపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పీఎం వనజాక్షి రాజేష్ మీడియాకు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో పేదలు మట్టి కొరకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని జిల్లా అధికారులు ఈ విషయంపై సమగ్రంగా పరిశీలించి తక్కువ రూపాయలకే మేరువా మట్టి అందే విధంగా కూపన్ల పంపిణీ చేయాలని 300 రూపాయలకు మేరువామటి అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ విజ్ఞప్తి చేశారు.

## సాదాసీదా గా గూడూరు మండల పరిషత్ సమావేశం



**పెడన,జూన్ 16 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండల పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు అధ్యక్షతన సోమవారం నాడు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సమావేశంలో పలు ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొని గడచిన సమావేశపు ఫలితాలను తెలియజేసారు. జరగబోవు పనుల గురించి వివరిస్తూ ఉండగా ఎంపీపీ మధు తగు సూచనలు చేసియున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు వైస్ ఎంపీపీ నేతల కుటుంబ రావు తహశీల్దార్ డి రాజ్యలక్ష్మి ఈ వో పి ఆర్ డి బి రాజేశ్వరి ఏ వో కె.రామకృష్ణ ఎమ్ వనజ గూడూరు మండల ఎంపీటీసీ లు సర్పంచ్ లు వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆలూరులో గద్వాల సోమన్న శాంతి కపోతం పుస్తకావిష్కరణ





**కర్నూలు,జూన్ 16 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న 72వ పుస్తకం"శాంతి కపోతం" పుస్తకావిష్కరణ సోమనాథ ప్రేమ మందిరం,రాధాస్వామి ఆశ్రమం ప్రాంగము,ఆలూరు,కర్నూలు జిల్లాలో ఘనంగా జరిగింది.ప్రముఖ రచయిత్రి,విశ్రాంత మండల విద్యాధికారిణి హత్తిబెళగల్లు రామలింగమ్మ,కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల హిందీ అధ్యాపకురాలు యం.పార్వతి,విశ్రాంత డి.ఎస్పీ రంగముని,విశ్రాంత డి.పి.ఓ.శ్రీనివాసులు, వీరస్వామి మరియు విచ్చేసిన ప్రముల చేతుల మీద శాంతి కపోతం పుస్తకావిష్కరణ చేశారు.దీనితో పాటు హత్తిబెళగల్లు రామలింగమ్మ గారి "నా జీవన పథంలో.." పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం కృతికర్త గద్వాల సోమన్న వారి విశేష కృషి గాను సత్కరించారు.ఈ కార్యక్రమంలోపద్య కవి ఈశ్వరప్ప, విశ్రాంత గ్రంథాలయ అధికారి నీరుగంటి వెంకటేశ్వర్లు, స్థానిక గ్రంథాలయ అధికారి విజయ భాస్కర్, సభ సమన్వయకర్త మహాదేవి, నాగజ్యోతి,అడ్వకేట్ భాస్కరగౌడ్.. మొదలగు వారు పాల్గొన్నారు. అనతి కాల వ్యవధి లో 72 పుస్తకాలు వ్రాసి,ముద్రించిన సోమన్నను నాగలదిన్నె ప్రధానోపాధ్యాయులు ఎ. జాన్సన్ ,తోటి ఉపాధ్యాయులు

# దివ్యాంగులకు అండగా ఉంటా.. ఆదుకుంటా

- మనోధైర్యం, ఆత్మ నిబ్బరం మీ గమ్యం కావాలి. • మీ సంకల్పానికి చేతులెత్తి మొక్కాలి • డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రూ.4 కోట్లతో ఉపకరణాలు • రూ.86 లక్షల కృత్రిమ ఉపకరణాల పంపిణీ చేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, జూన్ 16 (వార్తాప్రభ) :** ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగులకు అండగా ఉండి ఆదుకుంటామని, మీరు మనో ధైర్యంతో, ఆత్మ నిబ్బరంతో ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో) ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకరణాలను మంత్రి సుభాష్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని సకలాంగులు మాదిరిగా సమాజంలో ఉన్నతంగా ఎదగాలని మంత్రి సుభాష్ విభిన్న ప్రతిభావం తులైన దివ్యాంగులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సుమారుగా రూ. 86 లక్షలతో 290 మంది దివ్యాంగులకు 554 కృత్రిమ అవయవాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచే స్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ముఖ్యంగా ఆర్థోపెడిక్, దృష్టిలోపం, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణ సిబ్బంది, ఆసుపత్రులు ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతనంది స్తుందన్నారు పిల్లలు, మహిళలు, వృద్ధులు మరియు వికలాంగు లకుతగిన శిక్షణ కార్యక్ర మాలను నిర్వహిస్తుందన్నారు. గత సంవత్సరం నవంబర్ 4 వ తేదీన నియోజకవర్గ పరిధిలో ఆలింకో సంస్థ దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వికలాంగత్వ లోపాలను శాస్త్రీయ పరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. అదేవి ధంగా కృత్రిమ అవయవా ల పంపిణీకై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రూ. 4 కోట్లు సంస్థ కేటాయించిందని దీనిలో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గానికి రూ.86 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 68, ట్రై సైకిళ్లు 41, వీల్ చైర్లు 62, నడక కర్రలు 30, మందికి, అత్యధిక డిజిటల్ వినికిడి యంత్రాలు బ్యాటరీలతో సహా 22 మందికి ఉచితంగా ఆయన సంస్థ తరుపున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలింకో సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్ సింగ్, పి ఓ రవి శంకర్, శివాసిస్ పట్నాయక్, జిల్లా పరిషత్ సీఈవో వి వి వి ఎస్ లక్ష్మణరావు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ రాదంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ, ఎంపీడీవోలు పద్మజ్యోతి, రాంబాబు, శ్రీనివాస్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'తల్లికి వందనం' మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలి

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్(సిఐటియు)




**తిరువూరు,జూన్ 16 (వార్తాప్రభ) :** మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎన్ఎంఆర్ కార్మికులకు షరతులు లేకుండా తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం మేనేజర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్(సిఐటియు) ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తల్లికి వందనంతో సంక్షేమ పథకాలను మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎన్ఎంఆర్ కార్మికులకు అమలు చేయాలని మరియు మున్సిపల్ కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలని జిఓ ఎంఎస్ నెంబరు 36 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో 123 మున్సిపాలిటీల్లో నివసిస్తున్న కోటిన్నర మంది ప్రజల అవసరాలు తీరుస్తూ ప్రజారోగ్యం, పర్యావరణాన్ని కాపాడటంలో సుమారు 48 వేలమంది మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుధ్య, ఎన్ఎంఆర్ కార్మికులు విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. కరోనా, వరదలు, తుఫాను వంటి సమయాల్లో ప్రాణాలు పణంగా పెట్టి సేవలు చేస్తున్నారని తెలిపారు. అయినా వారికి చాలీచాలని జీతాలే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తే కొంత ఉపశమనం ఉంటుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు చెల్లించిన విధంగా ఇంజనీరింగ్ కార్మికులకు రూ.21 వేలు, రూ.24,500 చొప్పున చెల్లించాలని కోరారు. వారికి ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళనలకు రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆకుల రవి మున్సిపల్ యూనియన్ నాయకులు మోదుగు సురేష్, మారిపోగు నాగరాజు, వెంకటేశ్వరావు, వాసు, గోపి, శ్రీను, బాజీ ,రఫీ ,రమణ, మోహన్ రావు, శ్రీను ,మరియు మున్సిపల్ వర్కర్లు ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు

## అతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**అమలాపురం,జూన్ 16 (వార్తాప్రభ) :** అతిసార వ్యాధి (డయేరియా)మహమ్మారి పట్ల వైద్య శాఖ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు.కలెక్టరేట్ నందు అతిసార వ్యాధి పై ముద్రించిన ప్రచార కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రానున్న రెండు నెలల పాటు పల్లెల్లో మురికి వాడల్లో స్టాప్ డయేరియా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.స్టాప్ డయేరియా క్యాంపెయిన్ సందర్భంగా జూన్ నుంచి జూలై 31 వరకు రెండు నెలలపాటు జిల్లా వ్యాప్తంగా స్టాప్ డయేరియా క్యాం పెయిన్ నిర్వహించాలన్నారు. దీనిలో భాగంగా ఈనెల 16 నుండి ప్రతి ఇంటికి 2 ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు 14 జింక్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతి పీహెచ్సీ, సిహెచ్సి హెల్త్ హెల్త్ సెంటర్లు అంగన్వాడీ కేంద్రాలు జిల్లాలో 2,456 వరకు ఉన్నాయని వీటిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు జింక్ మాత్రలు సమృద్ధిగా అందుబాటులో ఉంచామన్నారు. అతిసార వ్యాధితో బాధపడేవారు. ఈ కేంద్రాలను సందర్శించి ఓ ఆర్ ఎస్ జింక్ మాత్రలు వాడాల న్నారు. మైల్డ్, సివియర్, సీరియస్ కేసులకు సం బంధించి ఎబి సి ప్లాన్ ఉందని,సివియర్ సీరియస్ కేసులు ఆసు పత్రులలో వైద్య సేవలు పొందాలన్నారు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని, తల్లికి అతిసారపై అవగాహన కల్పించుట, ఏఎన్ఎం,ఆశా,ఇబ్బంది ద్వారా గృహ సందర్శనలో భాగంగా అతిసార లక్షణాలు కనుగొంటారన్నారు. హెల్త్ వెల్నెస్ సెంటర్ల పరిధిలోని అన్ని పాఠశాలల్లోని బడి పిల్లలకు హ్యాండ్ వాష్, పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తారన్నారు. అతిసార ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నాణ్యతను పరీక్షించుట, నీటిలో నాణ్యత లోపించిన యెడల పంచా యతీ సిబ్బందితో క్లోరినేషన్ చేయించుట ద్వారా సురక్షిత నీరు అందేలా చూడాలన్నారు.కీటక జనిత వ్యాధుల నియంత్రణ పట్ల డెంగ్యూ,మలేరియా వ్యాధుల ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.రక్షిత మంచినీరు ఉపయో గించడాన్ని, గ్రామ పంచాయతీ స్థాయిలలో పారిశుద్ధ్య పద్ధతులను అనుసరిస్తూ స్వచ్ఛ గ్రామం రక్షిత నీరు మెరుగైన భవిష్యత్తు నినాదంతో రెండు నెలల అవగాహనా ప్రచారం గావించాలన్నారు. స్టాప్ డయేరియా ప్రచారం ప్రజారోగ్యం పట్ల దృఢ సంకల్పాన్ని నొక్కి చెబుతుందన్నారు.ఈ రెండు నెలల కాలంలో సమగ్రమైన,బహుళ క్షేత్ర విధానాన్ని అనుసరిస్తూ బాలల మరణాన్ని పూర్తిగా అరికట్టాలన్నది స్టాప్ డయేరియా ప్రచార ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎంఅండ్ హెచ్వో సిహెచ్ వి.భరత లక్ష్మి,జిల్లా ఇమ్యూని కేషన్ అధికారి బీవీవి సత్యనారాయణ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుకపర్ర మేజర్ డ్రైన్ మరమత్తు పనులు ప్రారంభం



**పెడన,జూన్ 16 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో లోని పెడన మండల పరిధిలోని సంబంధించిన ఇసుక పర్ర మేజర్ డ్రైన్ మరమతు పనులు సోమవారనాడు ప్రారంభమయ్యాయి. పుల్లపాడు పంచాయతీ పరిధిలో ఈ పనులను జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ డ్రైన్ కింద వందలాది ఎకరాలు సాగుతున్నాయి. పొలాలు ముంపు బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా తూడు గుర్రపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు మూడు కిలోమీటర్ల మేర ఈ పనులను నిర్వహిస్తున్నట్లు నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కవుతరం డిసి చైర్మన్ సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి శీరం ప్రసాద్ చోడవరం నీటి సంఘం అధ్యక్షుడు గూడవల్లి భద్రాచలం పెనుమల్లి నీటిసంఘం అధ్యక్షుడు ఆత్మూరి వెంకటేశ్వరరావు పుల్లపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు పడమట గంటయ్య చోడవరం పాల సంఘం అధ్యక్షుడు ఊసా జ్వాలా బాబు గంధం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## "వరల్డ్ వెల్ బీయింగ్" ఫౌండేషన్ వారి మెగా జాబ్ మేళా



**విజయవాడ,జూన్ 16 (వార్తాప్రభ) :** గ్లోరియా ఆఫ్ ఆసియా అవార్డు పొంది, ఐ.ఎస్.ఓ సర్టిఫైడ్ సంస్థ అయిన వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతి బాయి ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగుల కొరకు మెగా జాబ్ మేళా జూన్ 23 సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల లోని ఎస్ కే బి ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేస్తున్నారు. టెన్త్,ఇంటర్, డిగ్రీ, బి.టెక్,పీజీ ఇలా అన్ని విద్యార్హతలు కలిగిన వారికి అవకాశం ఉంటుంది. ఈ జాబ్ మేళాలో ప్రతిష్టాత్మకమైన టెక్ మహేంద్ర , జిఎంఆర్ ఎయిర్ పోర్ట్, కోటక్ ,ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, మెట్రో, పేటీఎం, జస్ట్ డయల్, బ్లింక్ ఇట్, కాప్స్టోన్, అక్షర ఎంటర్ప్రైజెస్, షైనీడార్ ఎలక్ట్రానిక్స్ మున్నగు ప్రతిష్టాత్మకమైన కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి. కాబట్టి ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఏర్పాటు చేస్తున్న ఈ సువర్ణావకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకొవాలని శాంతి బాయి తెలిపారు. . కావున జూన్లి23 వ తారీకు సోమవారంలి మాచర్ల ఎస్ కే బి ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, వద్దకు ఉదయం 9 గంటలకు ప్రారంభించబడే ఈ జాబ్ మేళాలో విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ సెట్ తీసుకొని మెగా జాబ్ మేళలో పాల్గొనాలని ఈ చక్కటి అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవలసిందిగా వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతి బాయి ప్రకటనలో తెలియజేశారు. ఎన్రోల్ చేసుకోవడానికి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9885398475,8142656530

## మోపిదేవి మండల టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకునిగా ఒడుగు తులసిరావు




**కృత్తివెన్ను,జూన్ 16 (వార్తాప్రభ) :** మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా ఒడుగు తులసీరామ్ ని, తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించడం జరిగింది. దీనిలో భాగంగా సోమవారం నాడు మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుట్టి జనార్దన్ రావు ని మోపిదేవి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి నాగేశ్వరావు ని, మర్యాదపూర్వకంగా మోపిదేవి లో కలిసి పార్టీ స్థితిగతులపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తులసిరాం మాట్లాడుతూ మోపిదేవిలో మిగిలినటువంటి గ్రామ కమిటీలను అదేవిధంగా కే ఎస్ ఎస్ పూర్తి చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, బళ్ళ ప్రసాద్, పుప్పాల ఏసు, కొలుసు శివ రాజేష్, తదితరులు పాల్గొన్నారు...

## 18న సినీ సంగీత విభావరి

**విజయవాడ, జూన్ 16 (వార్తాప్రభ) :** వి కె మ్యూజిక్ మీడియా మరియు సుస్వర భారతి, హైదరాబాద్, దశమ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 18 తారీఖున సాయంత్రం 6.00 గం.లకు వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం లో " ఈ మధు మాసంలో - ఝుమ్మంది నాదం" శీర్షికతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎన్జీవో ల అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ట్రెజరీస్ మరియు అకౌంట్స్ డైరెక్టర్ ఎన్. మోహన్ రావు, పే అండ్ అకౌంట్ ఆఫీసర్ పద్మజ మరియు ప్రముఖ సర్జన్ డా. ఎస్. ప్రభాకర్ అతిధులుగా హాజరు కానున్నారు. ఈ సందర్భంగా జరిగే సినీ సంగీత విభావరి కి హైదరాబాద్ నుండి వచ్చే గాయని గాయకులు పాల్గొంటున్నట్లు వీకే మ్యూజిక్ మీడియా రెండు స్వతభారతి పి విజయకుమార్ తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలకు చర్యలు

- కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి పలుచోట్ల ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు





**శేరిలింగంపల్లి,జూన్ 16 (వార్తాప్రభ) :** కొండాపూర్ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులు,కాలనీవాసులతో కలసి పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ లు శంకుస్థాపన చేశారు.కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకులో 55 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పైపు లైన్లకు,రాఘవేంద్ర నగర్ కాలనీలో 50 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతో మంజీరా మంచి నీటి పైపు లైన్లకు స్థానిక నాయకులు,ప్రజలతో కలసి కొబ్బరి కాయలు కొట్టి పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రానున్న రోజులలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల కల్పనలో ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోని, అభివృద్ధి పనులను చేసుకుంటూ వెళ్ళటం జరుగుతున్నదని తెలియజేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్,హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ కొండాపూర్ సర్కిల్ మేనేజర్ సందీప్,సీనియర్ నాయకులు ఊట్ల కృష్ణ ముదిరాజ్,షేక్ చాంద్ పాషా,జూపల్లి శ్రీనివాస్ రావు,బాల రెడ్డి,సుద్దపల్లి విజయ్ కృష్ణ,కే.శివ కుమార్,జే.బలరాం యాదవ్,విజయ్ కుమార్ రెడ్డి,రమేష్,కే. శ్రీనివాస్, చంద్రమౌళి,నరసింహ రెడ్డి,వినీత సింగ్,రేణుక సౌజన్య, యూసఫ్, నవీన్,తిరుపతి యాదవ్,వెంకటేశ్వర్లు, డా.మల్లేష్ యాదవ్,మొహ్మద్ మతీన్,విజయలక్ష్మి,శోభ,బుడుగు తిరుపతి రెడ్డి,బసవ రాజు,షేక్ రఫీ,మాయ,వరాలు,కే. దేవిక,చంద్రకళ,వాణి, నారాయణమ్మ,దేవి,లక్ష్మి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కు 15వేల 166/, గో సంరక్షణ కు రు.5 వేల 300/ విరాళం



**పెనుగంచిప్రోలు,జూన్ 16 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం అబ్బినేని గుంట పాలెం గ్రామ వాస్తవ్యులు మదమంచి వేణు బాబు శ్రీవల్లి దంపతులు శ్రీ అమ్మవారి దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు విరాళముగా 10,116 రూపాయలు ఆలయ ధర్మకర్తలు బెజవాడ శ్రీనివాసరావు, శ్రీ పాలాది వెంకటరమణ ఆలయ సూపర్డెంట్ శ్రీ లక్ష్మణ్ సమక్షంలో విరాళం గా ఇచ్చినారు,మరియు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం రాజులపాలెం గ్రామ వాస్తవ్యులు రాయన్న సాయిబాబా దేవస్థానం గోసంరక్షణకు5,300 రూపాయలు తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ నగరం భరత్ నగర్ కు చెందిన తన్నీరు నరసింహ, వరమ్మ దంపతులు నిత్య అన్నదాన పథకమునకు 5051 రూపాయలు విరాళంగా ఇచ్చినారు, ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు.

# వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు పెండింగ్ పనులపై ఎమ్మెల్యే గాంధీ సమీక్ష మరియు ఆదేశాలు**



**శేరిలింగంపల్లి,జూన్ 16 (వార్తాప్రభ):**మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్,మియాపూర్,హఫీజ్ పేట్,చందానగర్ డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం జరిపిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని,ప్రజలకు ఎరువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం మరియు అన్ని విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని,ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని,ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని,ప్రజా సమస్యల పై అధికారులు నిర్లిప్తతను విడాలని, మీ దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యల పై స్పందించే అవసరం ఎంతైనా ఉంది అని,అదేవిధంగా జిహెచ్ఎంసి అధికారులు మరియు అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్లాలని పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజావసరాల దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా పరిగణలోకి తీసుకోని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని,మంజీర రోడ్డు నిర్మాణం పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శిచకూడదని,పెండింగ్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని, మంజూరైన అభివృద్ధి పనులకు త్వరలోనే ప్రారంభించేల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసారు.వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,జిహెచ్ఎంసి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండలని,గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ప్రజలకు నిత్యం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని,ఎక్కడ ఏ సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేలా చూడాలని అధికారులకు తెలియచేసారు,వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని,వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడలని,ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,పనులు పూర్తి చేసుకోవాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని పీఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు పీఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండి,క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలని,అన్ని కాలనీ లను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని,కాలనీ లలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చెయ్యాలని పీఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ ఇంద్రబాయి డిఈ శ్రీదేవి,డిఈ దుర్గాప్రసాద్ ఏఈ ప్రశాంత్,ఏఈ ప్రతాప్,ఏఈ సంతోష్ రెడ్డి,ఏఈ సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలపై అవగాహన

**వేములవాడ, జూన్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** 2025 విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రాథమిక పాఠశాల లింగంపల్లి గ్రామంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీపీఎస్ లింగంపల్లి పాఠశాల ఆవరణలో గ్రామ ప్రజల సమక్షంలో పిల్లల తల్లిదండ్రులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల పిల్లల తల్లిదండ్రులందరితో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గవర్నమెంట్ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచే విధంగా తల్లిదండ్రులు అందరిని మోటివేట్ చేశారు. మోటివేషన్ కు ప్రైవేట్ పాఠశాలలకు పంపించే పిల్లల తల్లిదండ్రులు అందరు స్పందించి ప్రాథమిక పాఠశాల లింగంపల్లి పాఠశాలలో చేర్పించడానికి ముందుకు వచ్చారు. పిల్లలు తల్లిదండ్రులకు భరోసా కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వేములవాడ రూరల్ మండల ఎంపీడీవో , వేములవాడ రూరల్ సిస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం హనుమాజీపేట కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీకాంత్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊరడి రవి , లింగంపల్లి పంచాయతీ సెక్రెటరీ ప్రేమ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకు శంకర్ , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు అబ్బగోని రవీందర్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి రాణి మేడం అంగన్ వాడి టీచర్ వాణిశ్రీ గ్రామ ప్రముఖులు వెంకన్న, నరసన్న, పుల్లూరి రాజేందర్, మహేందర్, ప్రవీణ్ మరియు పాఠశాల పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సేవ, సూపర్ పాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం

**బిజెపి పట్టణ అధ్యక్షుడు రా పెల్లి శ్రీధర్**

**వేములవాడ, జూన్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** సేవ, సూపర్ పాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని మోదీ 11 ఇళ్ల ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని వేములవాడ బిజెపి రా పె ల్లి శ్రీధర్ అన్నారు. సోమవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్ప సహకారం పేరట చేపట్టిన ప్రోగ్రాం లో భాగంగా సభ తిప్పాపురం లొ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ 11 ఏళ్ల మోడీ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూనే రైతాంగ అభివృద్ధి మరియు డిజిటల్ భారత్ వైపు ముందుకు తీసుకెళ్లడం ప్రసాద్ పథకం ద్వారా త్వరలో రాజన్న ఆలయ అభివృద్ధికి నిధులు కూడా మంజూరు చేయడం జరుగుతుంది మొన్నటికి మొన్న దేశ రక్షణ కొరకు మహిళల్ని సైతం ఆపరేషన్ సింధూరం ద్వారా నారి శక్తిని ప్రపంచానికి తెలియజేయడం జరిగింది అని అన్నారు

# అంతర్జాతీయ సహకార సంవత్సరం గా యు, ఎన్, సి, ఓ, గుర్తింపు, మండె

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**చుంచుపల్లి, హౌసింగ్ బోర్డు లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., కొత్తగూడెం కార్యాలయంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా సొసైటి చైర్మన్ మండే వీరహనుమంతరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ అంతర్జాతీయ వేదిక మన సహకార రంగాన్ని గుర్తించి, సహకార వ్యవస్థ అభివృద్ధి కొరకు ఈ సంవత్సరం ను సహకార సంవత్సరం గా నిర్ణయించారని అన్నారు, సహకార వ్యవస్థ అభివృద్ధి అంటె ప్రాథమికంగా రైతు అభివృద్ధి అని,రైతు బాగుంటేనే గ్రామాలు, పట్టణాలు, రాష్ట్రాలు మరియు దేశాలు బాగుంటాని తెలియజేసారు, అంతర్జాతీయ సహకార సంవత్సరం గా యు, ఎన్, సి, ఓ, గుర్తించటం అంటే, రైతును గుర్తించటం అన్నట్లే అని,ఈ సంవత్సరం రైతులందరికి వ్యవసాయం లో మంచి పంటలు పండాలని, కొత్తగూడెం సంఘం ను ఎఫ్ డి ఓ నమోదు చేయటం వలన రైతులకు మరింత సేవ చేయవచ్చని, ఎఫ్ డి ఓ ద్వార సుజాతనగర్ మండలంలోని 700 మంది రైతుల వద్ద నుండి రూ 2500/- లు వాటధనం క్రింద డిపాజిట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం కూడా అంతే వాటధనం జమ చేస్తుందని, అట్టి వాటధనం తో రైతులకు మరింత చౌక ధరలకు ఎరువులు విత్తనాలు మరియు పురుగు మందులు అందుబాటులో ఉంచుతామని, రైతుల అవసరమైన ట్రాక్టర్లు, వరి కోసే మిషన్లు మొదలగు వ్యవసాయ పరికరాలు కుడా ఈ ఎఫ్ డి ఓ ద్వార అందుబాటులో ఉంచుతామని తద్వార రైతు ఆదునిక పద్దతిలో వ్యవసాయ చేసి రైతు మరింత లాబాలు అర్జించి, రైతు అన్ని రంగాలలో అభివృద్ది చిందేలా చేస్తామని అన్నారు, గత సంవర్సరం కొత్తగూడెం




సంఘం ద్వార సుమారు 2 కొట్ల 50 లక్షల రూపాయల విలువగల ఎరువులను ఎంఆర్పి ధరలకు రైతులకు సరఫరా చేయటం జరిగిందని, ఈ సంవత్సరం కూడా రైతులకు సబ్సిడి పై పచ్చిరొట్ట విత్తనాలు మరియు ఎమ్మార్పీ ధరలకు ఎరువులు అందుబాటులో ఉంచుతామని తెలియజేసారు. ఈ సంవత్సరం యాసంగి సిజన్ లో ప్రభుత్వ మద్దతు ధరకు రైతుల వద్ద నుండి సుమారు 70 వేల క్వింటాల ధాన్యం అనగా 270 లారీల ధాన్యం ను కొనుగోలు చేసి ప్రభుత్వం కేటాయించిన మిల్లులకు సరఫరా చేయటం జరిగినది అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధక్షులు కూచిపూడి జగన్నాధ రావు, సొసైటి డైరెక్టర్లు బండి అమృత రావు, గుగులోతు చందర్, కర్నాటకపు రాంచందర్ రావు,తిట్ల విజయకూమారి, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతుల్ పాల్గోన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం!!

**● ఎంపీసీ, బైపీసీసీ, సీఈసీ గ్రూపుల్లో రాష్ట్రస్థాయి మార్కులు ● కృషి పట్టుదలతో టాప్ మార్కులు సాధ్యం ● ఉజ్వల భవిష్యత్తుకై ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలి ● కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాల్లో కృష్ణవేణి ప్రభంజనం సృష్టించినది. సోమవారం విడుదల అయిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సప్లిమెంటరీ ఫలితాల్లో మార్కుల సునామీ సృష్టించి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి టాపర్లను కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ...... ఎంపీసీ,



బైపీసీసీ, సీఈసీ గ్రూపుల్లో రాష్ట్రస్థాయి మార్కులు విద్యార్థుల కృషి, పట్టుదల లెక్చరర్ల అంకితభావంతో గత 12 సంవత్సరాలుగా సాధ్యవడంతున్నట్లు తెలిపారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470 మార్కులకుగాను టి శశాంక్ 466, ఎండి హుజాఇఫా 466, సిహెచ్ కార్తీక్ 466, సిహెచ్ సాత్విక 465, డి.హర ్షవర్ధని 465, సిహెచ్ వర్షిత్ 465, బైపిసి ప్రథమ సంవత్సరంలో 440 మార్కులకుగాను ఎం.సాత్విక 435, సీఈసీ ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకుగాను ఆర్.భవ్య 490, ముస్కాన్ అంజుమ్ 487 మార్కులు సాధించి రికార్డు సృష్టించడం సంతోషకరమైన విషయమని అన్నారు. తల్లిదండ్రుల కల నెరవేర్చే విధంగా విద్యార్థుల కృషి ఎల్లప్పుడూ కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.వెంకన్న, వైస్ ప్రిన్సిపాల్ నర్సింగరావు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# జర పైలం ఉల్లో!!

**● తాగి బండి నడిపారో ఇజ్జత్ పోద్ది ● పోలీసులకు చిక్కారో జైలుకు పోవుడే ● మాయ చేసే ఇకమాతులు మానుకోర్రి ● రోడ్లపై రూల్స్ పాటిస్తే అందరూ పైలమే**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**జర పైలం ఉల్లో.. అవునే... పైలం...పైలం.... ఎప్పుడూ... ఎందుకు... ఎక్కడ....!!ఇక జరా కథ చదువుండ్రి.... ప్రజల ప్రయాణం, ప్రాణాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ట్రాఫిక్ రూల్స్ ఎంత పట్టిష్టం చేసిన కూడా ఉల్లంగించేవారు ఉల్లంగిస్తూనే ఉన్నారు. నిత్యం రోడ్లపై పోలీసులకు తనిఖీల్లో చిక్కుతూనే ఉన్నారు. ఒకరు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి, మరొక రాంగ్ రూట్లో వచ్చి, ఇంకొకరు సిగ్నల్ జంప్ చేసి, ఇక పోరగాళ్లు ట్రిపుల్ రైడింగ్ సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తూ చిక్కుతున్నట్లు వేలాది వార్తలు నిత్యం చూస్తూనే, చదువుతూనే ఉన్నాము. తాజాగా రాము గుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఏడుగురుకి గోదావరిఖని కోర్టు శిక్ష విధించినది. ఒక్కొక్కరికి 2వేల రూపాయల జరిమానా విధించినది. రెండవసారి పట్టుబడిన వారికి








జైలు శిక్ష సైతం విధించినది. ఈ వివరాలను సీఐ రాజేశ్వరరావు ప్రకటనలో వెల్లడించారు. తాగి బండి నడిపారో ఇజ్జత్ పోద్ది, పోలీసులకు చిక్కారో జైలుకు పోవుడే అనే విషయాలు గుర్తు పెట్టుకుని వాహనాలతో రోడ్లపైకి ఎక్కండి. మాయ చేసే ఇకమాతులు మానుకోర్రి బాబులు. రోడ్లపై రూల్స్ పాటిస్తే అందరూ పైలమే అనే విషయాలు గుర్తు పెట్టుకుని నేను ట్రాఫిక్ రూల్స్ పాటిస్తా, కచ్చితంగా పాటిస్తానని శబదం చేసుకొని మరీ డ్రైవింగ్ చేయండి అని పోలీసు అధికారులు, స్వచ్ఛంద సేవకులు పదేపదే చెబుతున్న మాట.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం!!

**● డిజిటల్ తరగతులతో నాలెడ్జ్ ఇంప్రూవ్ ● ప్రైవేట్ స్కూల్లకి దీటుగా స్టాండర్డ్ ఎడ్యుకేషన్ ● విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ ● మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.సదానందం**




**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే లక్ష్యం అని తెలంగాణ గవర్నమెంట్ మోడల్ స్కూల్ రామగుండం ప్రిన్సిపల్ పి.సదానందం అన్నారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పుస్తకాలు, యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సదానందం మాట్లాడుతూ...... పాఠశాలల్లో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతులతో ప్రతి విద్యార్థి యొక్క నాలెడ్జ్ ఇంప్రూవ్ అవుతుంది అని అన్నారు. ప్రభుత్వ సూచనలతో ప్రైవేట్ స్కూల్లకి దీటుగా స్టాండర్డ్ ఎడ్యుకేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తును ఇవ్వడానికి క్వాలిఫైడ్ టీచర్లు విద్యాబోధన చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు అధిక




సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ ఆఫీస్ దగ్గర ఉద్రిక్తత

**హైదరాబాద్, జూన్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)**జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం దగ్గర బీజేపీ ఆందోళన చేపట్టడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు, . బీజేపీ కార్పొరేటర్లు, నేతలు భారీగా తరలివచ్చారు. నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఆఫీస్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రయత్నం చేయగా పోలీసులు బీజేపీ కార్యకర్తలను అడ్డుకున్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## బీసీ పక్షపాతిగా ఉన్న "ముదిరాజ్ బిడ్డ" డాక్టర్ వాకాటి శ్రీహరికి శుభాకాంక్షలు




**శేరిలింగంపల్లి,జూన్ 16 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్దక,పాడి పరిశ్రమ,క్రీడలు,మత్సకార,యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తెలంగాణ సగర సంఘం మంత్రికి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసింది. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర,ఉపాధ్యక్షులు మోదల ఆంజనేయులు సగర,కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర,నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సగర లు మంత్రిని తన ఛాంబర్ లో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ బీసీల పక్షపాతిగా ఉన్న ముదిరాజు బిడ్డ డాక్టర్ వాకిటి శ్రీహరి కి క్యాబినెట్ లో స్థానం కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజులలో మెజారిటీగా ఉన్న బీసీల కోసం మరో ముగ్గురికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని జిల్లా వర్కింగ్ జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి ..

**(టి యు డబ్ల్యు జె 143 ) జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, కలక్టర్ ఆదేశాలతో సర్క్యులర్ జారీ చేసిన జిల్లా విద్యాధికారి ఉత్తర్వుల కాపీని టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ కు అందజేసిన డీఈవో..**





PROCEEDINGS OF THE DIST EDUCATIONAL OFFICER MEDCHAL - MALKAJGIRI DIST
Present: Smt. I. VijayaKumari, M.A. B.Ed

Rc.No.1515/A6/2025 Dt:16.06.2025

Sub: School Education- Medchal Malkajgiri District- Fees Concession to the Children of working journalists studying in private recognized schools in Medchal Malkajgiri District - Orders- Issued- Reg

Ref: Representation dated:16.06.2025 of the President of Telangana Union of Working Journalists (TUWJ), Regd.No.TUWJ 143, Medchal Malkajgiri District.

***

The attention of all the Mandal Educational Officers in the district are invited to the reference cited of Telangana Union of Working Journalists (TUWJ), Regd.No.TUWJ 143, Medchal-Malkajgiri District has requested to provide 50% fee concession to the children of working journalists studying in private schools of Medchal Malkajgiri District.

Therefore, the management of private recognized schools of Medchal Malkajgiri District are requested to give fee concession to the maximum extent possible to the children of the working journalists studying in Medchal -Malkajgiri District for the academic year 2025-26.

The Mandal Educational Officers in the Medchal Malkajgiri District are requested to take action accordingly.

The receipt of these proceedings should be acknowledged.

District Educational Officer
Medchal - Malkajgiri Dist

To
All the Private recognized school managements in the District through the concerned Mandal Educational Officers
Copy to the President of Telangana Union of Working Journalists (TUWJ), Regd.No.TUWJ 143, Medchal-Malkajgiri District
Copy to all the Mandal Educational Officers in the District

**జవహర్ నగర్, జూన్ 16:(వార్తా ప్రభ)**2025 – 26 విద్యా సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ , ఎయిడెడ్ విద్యా సంస్థల్లో 50% ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే (హెచ్–143) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ప్రధాన కార్యదర్శి ఉద్దండ వెంకట్ లు .కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ స్పందించి సర్క్యులర్ జారీ చేయాలని డీఈఓ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాఅధ్యక్షులు అమరేందర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలల నుండి 50 శాతం స్కూల్ ఫీజు రాయితీ కల్పిస్తున్నామని, ఈ ఏడాది కూడా జిల్లా కలెక్టర్ కు చేసిన ప్రాతినిధ్యం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్లకు సర్క్యులర్ ఉత్తలు జారీ చేయడమే గాక ఫీజు రాయితీ అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు ఉత్తర్వుల కాపీని జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నాగేంద్ర బాబు,శ్రీరాములు ,కిషోర్,నవీన్ చారి,రఘు,అరుణ్,శ్రీధర్, బుచ్చిరెడ్డి, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## లాగింగ్ పాయింట్ల మెరుగైన సమన్వయం కోసం సమావేశం




**శేరిలింగంపల్లి,జూన్ 16 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి జోన్ పరిధిలో ఈ వర్షాకాలంలో సరైన నీటి పారుదల నెట్వర్క్ మరియు క్లియర్ వాటర్ లాగింగ్ పాయింట్ల కోసం మెరుగైన సమన్వయాన్ని నిర్ధారించడానికి జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్లు,మరియు ఇంజనీరింగ్ సిబ్బంది మరియు హైడ్రా సిబంది తో జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించబడింది.

# ఎడిటోరియల్

## మళ్ళీ జగన్ టూర్...ఏం జరగబోతోంది ?

వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ వారం రోజుల వ్యవధిలోనే మరోసారి పర్యటనకు వస్తున్నారు. ఆయన ఈ నెల 11న ప్రకాశం జిల్లా పొదిలిలో పర్యటించారు. అయితే ఆ టూర్ లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మహిళలు, పోలీసుల మీద రాళ్ళు రువ్వారని వైసీపీ నేతల మీద కేసులు పెట్టారు.ఇక దాని మీద సీఎం చంద్రబాబు అయితే జగన్ మీద ఒక స్థాయిలో ఫైర్ అయ్యారు. జగన్ పర్యటనలకు అనుమతి ఇస్తుంటే అలజడులకు వైసీపీ సిద్ధమవుతోందని మండిపడ్డారు. ఈ విషయం ఇలా ఉండగానే జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటనకు వస్తున్నారు. పోలీసుల వేధింపుల వల్ల వైసీపీ నాయకుడు నాగ మల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ సిద్ధమయ్యారు.అయితే ఈసారి జగన్ పర్యటనకు పోలీసులు ఆంక్షలు బాగా పెట్టారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. జగన్ పర్యటనలో ఎన్ని వాహనాలు ఉంటాయి, ఎంత మంది జనాలు పాల్గొంటారు అన్న దాని మీద పోలీసులు వాకబు కోసం వైసీపీ నేతలకు నోటీసులు జారీ చేశారు.జగన్ టూర్ లో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అనుమానం ఉంటే ఆ పర్యటనను ఏ సమయంలోనైనా రద్దు చేయగలమని పోలీసులు ఆ నోటీసులో పేర్కొన్నారు. అంతే కాదు జగన్ పర్యటన షెడ్యూల్ ను ఏ పరిస్థితుల్లో అయినా సవరించే అవకాశం అధికారం తమకు ఉందని పోలీసులు పేర్కొన్నట్లుగా వైసీపీ నేతలు చెబుతున్నారు.దీని మీద వైసీపీ నేతలు ఫైర్ అవుతున్నారు. తమ నాయకుడి పర్యటనలకు వస్తున్న ఆదరణ చూసి ఈ విధంగా షరతులు పెడుతున్నారు అని అంటున్నారు. ఇక గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు అంబటి రాంబాబు అయితే చంద్రబాబు ప్రభుత్వం మీద ఫైర్ అయ్యారు.పోలీసుల ద్వారా జగన్ పర్యటనలను అడ్డుకోవాలని చూస్తున్నారు అని ఆయన విమర్శించారు. తమ పార్టీ నేత చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించవద్దా అని ఆయన ప్రశ్నించారు. జగన్ పర్యటనలో హింస సృష్టించేందుకు టీడీపీ వారు చూస్తున్నారు అని ఆయన ఆరోపించారు. జనాలను వారే పెట్టించి కోడి గుడ్లు జగన్ మీద వేయిస్తారు అని సంచలన ఆరోపణలు చేశారు.ఈ తరహా బెదిరింపులకు తాము భయపడేది లేదని ఆయన స్పష్టం చేస్తున్నారు. తమ అధినేత పర్యటన విజయవంతం చేస్తామని అంటున్నారు. అయితే జగన్ పొదిలి టూర్ లో చోటు చేసుకున్న ఘర్షణలు పెద్ద ఎత్తున చర్చకు ఆస్కారం ఇచ్చాయి. ఎవరు ఎవరిని రెచ్చగొట్టారో తెలియదు కానీ ఘర్షణ అయితే జరిగింది. మరి ఇపుడు కూడా అలాంటి సన్నివేశాలు రిపీట్ అవుతాయా లేక అవకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారా అన్న డిస్కషన్ సాగుతోంది.మరో వైపు చూస్తే జనాల ముసుగులో టీడీపీ వారే అలజడులు సృష్టిస్తారు అని వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. తమ పార్టీకి ప్రజాస్వామ్యంగా ఉన్న హక్కులను వాడుకుంటూ పర్యటనలు చేసుకోకూడదా అని ప్రశ్నిస్తున్నారు. జగన్ పర్యటనలకు ఆటంకాలు సృష్టిస్తూ అసలు ఆయన బయటకు రాకుండా చూసేందుకే ఇలాంటివి చేస్తున్నారని షరతులు పెడుతున్నారని మండిపడుతున్నారు. ఇవన్నీ సరే కానీ ఈ నెల 18న జగన్ రెంటపాళ్ళ పర్యటన ఎలా సాగుతుంది అన్నదే ఇపుడు అందరిలో ఆసక్తిగా మారింది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## సుజనా చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్



**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ను మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, పశ్చిమ నియోజకవర్గ కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.మే నెలలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి కొద్దిరోజుల విశ్రాంతి అనంతరం తిరిగి కోలుకున్నారు..ఆయనను సోమవారం మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ కూటమి నేతలతో హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సుజనా వారిని ఆప్యాయంగా పలకరించారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ మహిళా నేత చింతలపూడి బేబీ రత్నకుమారి ,తదితరులు ఉన్నారు..

## పెద్దిరెడ్డిపల్లి లో కొలువుతీరిన అంకాలమ్మ తల్లిని దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి జూన్ 16 వార్తా ప్రభ ప్రతినిధి** నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వెలసి ఉన్న అంకాలమ్మ తల్లిని సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి లు దర్శనానంతరం దేవస్థాన గౌరవ సభ్యులు అడుసుమల్లి వెంకటనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి పట్టు వస్త్రంతో దారపనేని, బైరెడ్డిలకు సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అడుసుమిల్లి లక్ష్మీదేవి,అడుసుమిల్లి రమేష్, అడుసుమిల్లి రవి, రజిని దంపతులు, తిరి వీధి కేశవరావు, దారపనేని చిన్న చెన్నయ్య, దారపనేని రాజేంద్రప్రసాద్, పాలపర్తి వెంకటేశ్వర్లు, రావెళ్ళ నాగార్జున దంపతులు తదితర భక్త బృందం అమ్మవారిని దర్శించుకున్నారు.

## మండల పార్టీ కమిటీల ఎన్నికల పరిశీలకుడిగా నమ్మి భాను ప్రకాష్ యాదవ్ నియామకం

### నమ్మి భానుకి శుభాకాంక్షలు తో పాటుగా హర్షం వ్యక్తం చేసిన పలువురు బి సి నాయకులు

**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం తెదేపా ఎన్నికల పరిశీలకులు గా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ ని ( జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు రూరల్ మండలాలలో పార్టీ కమిటీల ఎన్నికల పరిశీలకుడిగా తనని నియమిస్తూ తెదేపా రాష్ట్ర కార్యాలయం నుండి ఆదేశాలు అందినట్టు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ సోమవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. కాగా నమ్మి భాను పార్టీ సేవలు గుర్తించిన తెదేపా అధిష్ఠానం ఆయనకు సముచిత స్థానం కల్పించడం పట్ల ఆయన సన్నిహితులు, హితులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నమ్మి భాను ప్రకాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు , జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యామంత్రి నారా లోకేష్ బాబుకు, విజయవాడ ఎంపి కేశినేని శివనాద్ (చిన్ని)కి పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి నెట్టెం రఘురాముకి, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఒక బీసీ నాయకుడు అయినటువంటి తనపై ఇంత



గురుతర బాధ్యతను పెట్టినందుకు వారి నమ్మకాన్ని ఒమ్మి చేయకుండా కమిటీ ల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తన శాయశక్తుల కృషి చేస్తానని నమ్మి భాను తెలిపారు.

## అధునాతన సౌకర్యాలతో మహిళా పోలీసు స్టేషన్ పునర్నిర్మాణం

● లాంఛనంగా ప్రారంభించిన నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ● మహిళలు, బాలికలకు రక్షణ కోసమే మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు. ● న్యాయం కావాలని వచ్చిన ప్రతిఒక్కరికీ స్వాంతన కలిగించాలి ● నేరస్తులకు శిక్షలు పడేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోండి ● విజయవాడ నగర పోలీసు కమిషనర్ పిలుపు







**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బందర్ రోడ్డులోని పాత కంట్రోల్ రూమ్ భవనంలో ఉన్న మహిళా పోలీసు స్టేషన్ కార్యాలయం ను అత్యాదునిక సౌకర్యాలతో ఆధునీకరించి పునర్నిర్మించడం జరిగింది. ఆధునీకరించిన మహిళా పోలీసు స్టేషన్ కార్యాలయాన్ని సోమవారం నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఆధునీకరించిన మహిళా పోలీసు స్టేషన్ లో అధికారుల రూమ్లు, కోర్ట్ రూమ్, రిసెప్షన్, మహిళా హెల్ప్ డెస్క్ కౌన్సిలింగ్ సెంటర్ లతోపాటు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వింగ్, పిల్లల కోసం ప్రత్యేకంగా చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్ ప్లే రూమ్ లను తదితర విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత , తిరుమలేశ్వర రెడ్డి , ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి , కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్ , ఎ.డి.సి.పి.లు ఎ.వి.ఎల్ ప్రసన్న కుమార్ , ఎ.సి.పి.లు శ్రీమతి లతా కుమారి, శ్రీమతి స్రవంతి రాయ్ , పావన్ కుమార్ , ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సిబ్బందితో మాట్లాడుతూ..... మహిళలు, బాలికల యొక్క రక్షణ కొరకు ప్రత్యేకంగా మహిళా పోలీసు స్టేషన్ లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడకు వచ్చే బాధితులు స్వాంతన పొందేలాగా సంవ్యవనం పాటిస్తూ మర్యాధగా మాట్లాడాలి, బాధితులకు మనం అండగా ఉన్నామనే భావన వచ్చేవిధంగా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలి. నేరస్తులకు కచ్చితంగా శిక్ష పదేవిధంగా చర్యలు తీసుకోవాలి. టెక్నాలజీ ఆధారంగా చేసుకుని సాక్ష్యాలను సేకరించి ముందుకు వెళుతూ ఎట్టి పరిస్థితులలో కూడా నేరస్థుడు నేరం చేయాలంటే భయపడేలాగ, నేరం జరిగితే కచ్చితంగా 24 గంటల లోపే నేరస్థుడిని గుర్తించేలాగా ఆపద సమయాలలో బాధితులకు (మహిళలు/బాలికలకు) మేము ఉన్నాం అనే భరోసా కల్పించే విధంగా విధులు నిర్వహించాలని తెలియజేశారు.

## రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి విఘ్నాలు రాకుండా రక్షించాలి - కేశినేని వెంకట్

● లేబర్ కాలనీ మైదానంలో డూండీ గణేష్ విగ్రహ శంఖుస్థాపన మహోత్సవ కార్యక్రమం
● ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్





**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు రాకుండా ఆ విఘ్నాధిపతి కాపాడాలని , రాష్ట్ర ప్రజలందరిపై ఆ మహా గణపతి ఆశీస్సులు వుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్ కోరుకున్నారు. డూండి గణేష సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు సోమవారం జరిగిన శంఖుస్థాపన మహోత్సవానికి కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వీరికి డూండీ గణేష సేవాసమితి వ్యవస్థాపన అధ్యక్షుడు డూండీ రాకేష్ తో పాటు కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్ పూజ కార్యక్రమాలు నిర్వహించిన కొబ్బరికాయులు కొట్టి శంకుస్థాపన చేయటంతోపాటు షెడ్డు నిర్మాణానికి కర్ర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహం రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయటం ప్రజలందరి అదృష్టమన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం లో సినీ నటుడు సుమన్ తో కలిసి పాల్గొనటం చాలా సంతోషంగా వుందన్నారు. వినాయకచవితి కి అందరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు. అనంతరం సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ ఖైరతాబాద్ వినాయక విగ్రహాన్ని మించిన ఎత్తులో మట్టి తో వినాయక విగ్రహం తయారు చేయటం చాలా గొప్ప విషయమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తున్నందుకు డూండి గణేష సేవాసమితికి అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, డూండి గణేష సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు డూండీ రాకేష్ మాట్లాడుతూ గతంలో 63 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, గత నాలుగేళ్లుగా 72 అడుగుల మహామట్టి గణపతి విగ్రహాన్నిఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం త్వరగా పూర్తిగా ఆ అభివృద్దిను ప్రజలందరూ అందుకోవాలనే ఆకాంక్షతో 72 అడుగుల



మహామట్టి గణపతి విగ్రహానికి భూమి పూజ శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా వుందన్నారు.అతిధులుగా విచ్చేసిన కేశినేని వెంకట్, సినీనటుడు సుమన్ కి కృతజ్ఞతలు తెలిపారు. మహామట్టి గణపతి పోస్టర్ లాంచ్ కార్యక్రమం త్వరలోనే వుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డూండి గణేష సేవాసమితి కమిటీ సభ్యులు గడ్డం రవి, పేర్ల రవి, ముక్తేశ్వరరావు, డి.సుబ్బారావు, చైతన్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, డివిజన్ అధ్యక్షులు శివశర్మ, పేరం సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు రేగళ్ల లక్ష్మణారావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రవంకలో చిరుత సంచారం

**కర్నూలు, జూన్ 16( వార్త ప్రభ)** కర్నూలు జిల్లాలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. కోసిగి మండల కేంద్రానికి సమీపంలో ఎర్రవంకలో చిరుత ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. విషయం తెలుసుకున్న ప్రజలు పెద్ద ఎత్తున పులిని చూసేందుకు ఎగబడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చిరుత పులి ఉన్న ప్రాంతం నుంచి ప్రజలను దూరంగా పంపించేశారు. చిరుత అనారోగ్యంగా ఉండటంతో పరుగెత్తలేని పరిస్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## చేజర్ల వ్యవసాయ శాఖ అధికారిగా హిమబిందు బాధ్యతలు స్వీకరణ



**చేజర్ల జూన్ 16 (వార్తాప్రభ)** వ్యవసాయ శాఖ కార్యాలయంలో చేజర్ల మండల వ్యవసాయ అధికారిగా పి.ఎస్ హిమబిందు బాధితులు స్వీకరించారు. సాధారణ బదిలీలు భాగముగా ఇక్కడ పని చేస్తున్న వ్యవసాయ అధికారి శశిధర్ సంఘం మండలం కి బదిలీ అవ్వగా నెల్లూరులో పనిచేస్తున్న హిమబిందు చేజర్ల మండలానికి బదిలీ అయి వచ్చారు.ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది వచ్చి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి.ఎస్ హిమబిందు మాట్లాడుతూ రైతులకు న్యాయమైన ఎరువులు పురుగు మందులు సకాలంలో అందేచేలా కృషి చేస్తానని తెలిపారు.అంతేకాకుండా అన్నదాత సుఖీభవ ఈ కేవైసీ ఈ నెల 20 తేది లోపుల త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓఎస్ ఎల్.సుజాత డివి.సుబ్బారావు మరియు విఎఎ లు విహెచ్ఎ లు పాల్గొన్నారు.

## ఏఐ తో విస్తృతమైన స్టార్టప్ అవకాశాలు






**విజయవాడ పశ్చిమ జూన్ 16:(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను సద్వినియోగం చేసుకోగలిగితే విస్తృతమైన స్టార్టప్, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అమెరికాకు చెందిన ట్రోపోలీప్ కంపెనీ సిఇఓ ప్రదీప్ పులిపాటి అన్నారు. కెబిఎన్ పిజి కళాశాల ఎం.సి.ఎ విభాగం ఆధ్వర్యంలో సోమవారం 'రివల్యూషనరీ అప్లికేషన్స్ ఆఫ్ ఏఐ ఇన్ రియల్ వరల్డ్' అనే అంశం మీద గెస్ట్ లెక్చర్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రదీప్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న నవీన మార్పులు, వివిధ రంగాల్లో (వాణిజ్యం, వైద్యం, రవాణా, విద్య, వ్యవసాయం) ఏఐ వల్ల కలుగుతున్న ప్రయోజనాలు, మనదేశంలో లో ఏఐ వృద్ధికి ఉన్న అవకాశాలను వివరించారు. ఏఐ , మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్, న్యూరల్ నెట్వర్క్స్, నేచురల్ లెర్నింగ్ ప్రాసెసింగ్, జనరేటివ్ ఏఐ తదితర భావనలను ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ట్రోపోలీప్ సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన ప్రాజెక్టుల ఉదాహరణల ద్వారా విద్యార్థులకు సమకాలీన అంశాల పట్ల స్పష్టమైన అవగాహన కలుగజేసారు. ఏఐ రంగంలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే దిశగా విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ టెక్నాలజీ మీద అవగాహనతో పాటు దాన్ని తగిన సందర్భంలో, తగిన విధంగా వినియోగించడంలో కూడా విద్యార్థులు నైపుణ్యం సాంధించాలన్నారు. హిందూ హై స్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, పి.జి విభాగం డైరెక్టర్ డాక్టర్ వెంకటేష్, ఎంసిఎ విభాగాధిపతి డాక్టర్ వి.టి.రామ్ పవన్ మల్లాది, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కు రూ.17 వేల 116/ విరాళం



**పెనుగంచిప్రోలు, జూన్ 16( వార్త ప్రభ)** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్న ధానం కు ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం వేమవరం గ్రామ వాస్తవ్యులు జొన్నలగడ్డ హరికృష్ణ, లతా దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ అమ్మవారిని దర్శించుకొని దేవస్థానం నిత్య అన్నదాన పథకమునకు 17,116 రూపాయలు ఆలయ ధర్మకర్త బెజవాడ శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు, వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణ మోహన్ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేశారు..

# ప్రజలలో చైతన్యం తోడ్పడే కళాత్మక యోగా

**2 కోట్ల 20 లక్షల మంది యోగాసనాల లక్ష్యం తో రాష్ట్ర స్థాయి పోటీలు**
**సెకండరీ హెల్త్ డైరెక్టర్ డా. ఎ.సిరి.**

**ఇబ్రహీంపట్నం, జూన్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**కళాత్మకమైన యోగాసనాలతో ప్రజలకు మరింత చైతన్యం చేసేందుకు యోగాసనాలపై విభిన్న పోటీలను నిర్వహించి నైపుణ్యవంతులైన కళాకారులతో యోగాసనాలకు విస్తృత ప్రాచుర్యం కల్పిస్తున్నామని రాష్ట్రంలో 2 కోట్ల 20 లక్షల మంది యోగాసనాలను ఆచరించాలనే లక్ష్యంతో యోగాంధ్ర కార్యక్రమానికి రూపకల్పన చేసినట్లు సెకండరీ హెల్త్ డైరెక్టర్ డా. ఎ.సిరి తెలిపారు. అంతార్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే టీమ్‌లను ఎంపిక చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల విజేతలతో సోమవారం ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సమీపంలోని డాన్‌బాస్కో పబ్లిక్ స్కూల్‌లో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పోటీలను సెకండరీ హెల్త్ డైరెక్టర్ డా. ఎ.సిరి, జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ లు జ్యోతి ప్రజ్వోలన చేసి ప్రారంభించారు. అనంతరం హెల్త్ డైరెక్టర్ డా. ఎ.సిరి మాట్లాడుతూ కళాత్మకమైన అంశాలతో కూడిన యోగాసనాలను ప్రదర్శించడం ద్వారా ప్రజలను యోగా పట్ల మరింత చైతన్యవంతులను చేయాలనే లక్ష్యంతో వివిధ విభాగాలలో యోగాసనాలపై పోటీలను నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. యోగా నృత్యం, యోగా చిత్రలేఖనం, యోగా ఫోటోగ్రాఫీ, యోగా స్లోగన్, వంటి అంశాలపై జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి విజేతలకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను గుర్తించనున్నామన్నారు.



అంతార్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మాసోత్సవాల ద్వారా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షాలాధి మంది ప్రజలను చైతన్యవంతులను చేసి యోగాసనాల వైపు ఆకర్షితులను చేశామన్నారు. రిజిస్ట్రేషన్ అయిన వారందరికి యోగాపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, వీరికి శిక్షణ ఇచ్చేందుకు ప్రతి జిల్లాలో మాస్టర్ ట్రైనర్స్‌ను గుర్తించి ఒక్కొక్క జిల్లాకు 100 మంది మాస్టర్ ట్రనర్స్‌తో ఐదు రోజులు శిక్షణ ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1లక్ష 25 వేల మంది శిక్షకులు యోగా కార్యక్రమంలో పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. 2 కోట్ల 20 లక్షల మంది ప్రజలకు శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ముందుకు వెళు తున్నామన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు 15 కేటగిరిలో జూనియర్, యంగ్, సీనియర్ గ్రూపులలో గెలుపొందిన విజేతలు మండల, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి వచ్చారన్నారు.యోగా మన జీవితంలో భాగం కావాలని, ఒత్తిడిని దూరం చేసి మానసిక



ప్రశాంతతకు యోగా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో విజేతలు ఈనెల 20వ తేదీ ఉదయానికి విశాఖపట్నం చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఈనెల 21వ తేదీ అంతార్జాతీయ యోగా దినోత్సవం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో యోగా చేసే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా జిల్లా వార్డు గ్రామ స్థాయిలో పెద్ద ఎత్తున యోగా నిర్వహించి పలు విభాగాలలో పోటీలు నిర్వహించామన్నారు. జిల్లాలో 10 లక్షల మందికి యోగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. అనంతరం వివిధ విభాగాలలో నిర్వహించే పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహిలు పాల్గొన్నారు.

## దాములూరు గ్రామ వైకాపా అధ్యక్షుడిగా సాంబశివరావు



**ఇబ్రహీంపట్నం, జూన్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**దాములూరు గ్రామ వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షుడిగా సాంబశివరావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా సోమవారం నాడు మాజీమంత్రి, వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జోగి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.సాంబశివరావు కు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం జోగి రమేష్ మాట్లాడుతూ కష్టపడి పని చేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని,పార్టీ బలోపేతానికి, మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు సైనికుల వలె పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమలో వైఎస్‌ఆర్‌సిపి మండలాధ్యక్షుడు రెంటపల్లి నాగరాజు,దాములూరు ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరావు,పార్టీ నాయకులు ఏడుకొండలు, వెంకటేశ్వరవు, నన్ను బుడే, షేక్ రజావలి, జున్ను బుడే, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థులను దత్తత తీసుకున్న గుడ్ సమారిటన్ సేవ ట్రస్ట్



**ఇబ్రహీంపట్నం, జూన్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**చింతలపూడి మండలం రాఘవపురం గ్రామానికి చెందిన పగడం అదయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. డయాలసిస్ చేయించుకుంటూ ఇల్లు గడవలేని దినస్థితిలో ఉన్నారు. వారు ఇద్దరు పిల్లలు నరేంద్ర,దుర్గ శ్రీ లను స్కూలుకి పంపించే ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న గుడ్ సమారిటన్ సేవ ట్రస్ట్ నిర్వాహకులు చిట్టేలు కోటేశ్వరరావు,హరీష్ లు కుటుంబానికి అండగా నిలబడ్డారు. వారిద్దరు పిల్లలను దత్తత తీసుకున్నారు. వారిని పాఠశాలలో జరిపించి, వసతి గృహంలో జాయిన్ చేశారు. ఇకనుండి ఆ ఇద్దరు పిల్లలు బాధ్యత గుడ్ సమారిటన్ సేవ ట్రస్ట్ చూసుకుంటుందని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా కుటుంబ అవసరాలకు కావలసిన నిత్యవసర సరుకులను కుటుంబానికి అందజేశారు.తోట ఆంజనేయులు,బత్తుల కళావతి తమ వంతు సహకారం అందించారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర కానుక కిట్లు పంపిణి



**ఇబ్రహీంపట్నం జూన్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోనికి కాచవరం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం నాడు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కానుక 2025 కిట్లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేతనకొండ గ్రామ సర్పంచ్ శ్రీమతి నళిని ఆశాలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుస్తకాల నుండి మంచి విజ్ఞానాన్ని సంపాదించాలని, ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఈ కానుకలను పంపిణీ చేస్తుందని అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లేపాక్షి రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తుందని పుస్తకాలు, బెల్టులు, డిక్షనరీ, బ్యాగులు, బూట్లు, దుస్తులు పాఠ్య పుస్తకాలు, పంపిణీ చేస్తుందని విద్యార్థులు అందరూ భవిష్యత్తులోఅన్ని రంగాలలో రాణించి స్థిరపడాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ని అన్నారు. మండల కో ఆప్షన్ సభ్యులు పటాన్ నాగుల్ మీరా, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు పత్రి చలపతిరావు, మండల ఉపాధ్యక్షులు షేక్ సమీవుల్లా, గ్రామ పార్టీ సెక్రెటరీ పయ్యావుల వెంకట్రావు,ఖాజా పఠాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భవాని, ఉర్దూ ఉపాధ్యాయులు మొహమ్మద్ ఇర్ఫాన్ పాషా పాల్గొన్నారు.

## విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదగాలి-ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట జూన్ 16 (వార్తప్రభ)**చదువు పూర్తి చేసుకుని పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదిగి దేశ అభివృద్ధికి పాటుపడాలని, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ అన్నారు. సోమవారం నాడు జగ్గయ్యపేట పట్టణం 22 వార్డు మిట్టగూడెం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టగర్ల్స్ హై స్కూల్ఊ లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు బ్యాగ్స్ మరియు ఇంటర్ విద్యార్థులకు బుక్స్ ను స్థానిక ఉపాధ్యాయులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత,సంస్కారం, మానవతా విలువలను కూడా నేర్పించాలన్నారు.విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల్లో రాణించడం వల్ల విద్య ఉద్యోగాల్లో వారికి మొదటి ప్రాధాన్యం లభిస్తుందన్నారు. చదువు పూర్తిచేసి ఉద్యోగాలకు పరిమితం కాకుండా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడేలా సేవలందించాలన్నారు.సాంకేతి క రంగంలో ఇంజినీర్లు, వ్యవసాయ రంగంలో అగ్రికల్చర్ విద్యార్థులు సేవలందించి గుర్తింపు పొందాలన్నారు.చాలా మంది విదేశాలకు వెళ్లి మంచి ఉద్యోగాలు చేస్తూ



స్థిరపడ్డారని అన్నారు.ఇంతటితో చదువును ఆపకుండా ఉన్నత చదువులు చదివేందుకు ప్రయత్నించాలని కోరారు.వ్యవసాయ రంగంలో మాస్టర్స్ చదివే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, ప్రపంచంలో ఎక్కడికు వెళ్లినా మంచిస్థాయిలో స్థిరపడుతారన్నారు.విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు గొప్పస్థాయిలో స్థిరపడి మంచి పేరును సంపాదించాలని కోరారు.అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వార్డ్ కౌన్సిలర్ గోట్టే నాగరాజు,స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి లత,స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి,15వ వార్డ్ కౌన్సిలర్ ఇర్రి నరసింహారావు,మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లి డ్యామ్ ను పరిశీలించిన రాష్ట్ర రైతు సంఘం నాయకులు



**వత్సవాయి జూన్ 16 (వార్తప్రభ)**మండలంలోని పోలంపల్లి గ్రామంలోని డ్యాం ను సోమవారం నాడు రాష్ట్ర రైతు సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కేవీవీ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో పోలంపల్లి డ్యాం ను పరిశీలించడం జరిగిందని 1942 ప్రాంతంలో ఈ ప్రాజెక్టును ఆనాటి అవసరాల రీత్యా బ్రిటిష్ ప్రభుత్వం ఆనకట్ట లాగా నిర్మించారని దాని ద్వారా ఎడమ కాలువకు దాదాపుగా 40 కిలోమీటర్లకు ఎక్కువగా ఉన్నా సబ్ ఛానల్ ద్వారా ఎంతో మంది రైతులకు పంటను పండించుకోవడానికి ఈ మునేరు సాగు మరియు త్రాగునీరుకు ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు 19 ఖానాలతో డ్యాం ఏర్పాటు చేయడం జరిగిందని ఇంజనీర్ల మరియు అంచనా వేసిన అధికారుల అంచనాలు తారుమారు కావడంతో ఒక పక్కకు కోతకు గురై నిరుపయోగంగా మారిందని అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పి జమలయ్య మాట్లాడుతూ రైతు సంఘం ఆధ్వర్యంలో డ్యామ్ ను మరియు బ్రిటిష్ కాలం నాడు కట్టిన ఆనకట్టను పరిశీలించారు. ఈ నిర్మాణం చేపట్టే క్రమంలో అధికారులు సమగ్ర స్థాయిలో అంచనాలు వేయలేకపోవడంతోనే నేడు అసంపూర్తిగా మిగిలిపోయిందని అన్నారు. ఇప్పటివరకు కూడా పడిన గండ్లను ఏ ప్రభుత్వాలు వచ్చినా పూడ్చడంలో విఫలమయ్యారని. వందల కోట్లు ఖర్చుపెట్టిన రైతులకు మాత్రం న్యాయం లేదు చేయలేకపోయారని నీటి నిల్వలను ఈ ఈ డ్యాం ద్వారా నిలువ ఉంచగలిగినట్లయితే రైతులు రబి మరియు ఖరీఫ్ రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని ఆలోచించిన అప్పటి ప్రభుత్వ యంత్రాంగం అనాలోచిత నిర్ణయాల వలన పూర్తి కెపాసిటీని అంచనా వేయలేకపోవడం వలన నేడు అసంపూర్తిగా బ్రిడ్జి మిగిలిపోవడంతో ఎవరికి ఉపయోగం లేకుండా శూన్యంగా మిగిలిపోయిందని అన్నారు. ఆనకట్టకు ఏర్పడిన గండ్లు ఇప్పుడు వరకు పూడ్చకపోవడం వలన రైతులకు ఎటువంటి ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అసంపూర్తిగా నిలిచిపోయిన ఈ డ్యామ్ ను పూర్తిచేసి ఈసారి నిర్మాణంలో అవగాహన లోపం లేకుండా చూసుకోవాలని తెలంగాణ ప్రాంత ప్రజలకు ముంపు ప్రమాదం లేకుండా రిటైనింగ్ వాల్ ను మరియు 13 కిలోమీటర్లకు పైగా గైడ్ వాల్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పరిశీలనలో రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మల్నిడి యల్లా మందారావ్ ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చుండూరు సుబ్బారావు కార్యవర్గ సీనియర్ రైతు సంఘం నాయకులు వల్లం కొండ బ్రహ్మం పను నరసింహారావు నల్లగర్ల లింగయ్య గుజ్జర్లపూడి స్వామి పేరా బత్తిన రాఘవేంద్ర షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## 20నే విశాఖకు మోడీ..

**విశాఖపట్టణం, జూన్ 16 (వార్తప్రభ):** మోదీ విశాఖకు రానున్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా వేడుకల్లో పాల్గొనేందుకు ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ఆ రోజు విశాఖలోనే బస చేస్తారు. మరునాడు ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఢిల్లీకి తిరుగు పయనమవుతారుప్రధానమంత్రి మోదీ విశాఖలో పర్యటించనున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా? జూన్ 21న యోగా కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ఇందుకోసం జూన్ 20వ తేదీన విశాఖకు చేరుకోనున్నారు.జూన్ 20వ తేదీన భువనేశ్వర్ నుంచి విశాఖ చేరుకోనున్న ప్రధాని మోదీ? ఆ రోజు రాత్రి తూర్పు నౌకాదళ అతిథిగృహంలో బస చేయనున్నారు. మరునాడు ఉదయం 6.30 నుంచి 7.45 వరకు విశాఖలోని ఆర్కే బీచ్ లో జరిగే యోగా డేలో పాల్గొననున్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు కూడా ఈ ఈవెంట్ లో భాగమవుతారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాని మోదీ తిరిగి ఢిల్లీకి వెళ్తారు.జూన్ 21 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజును భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలను చేపట్టనుంది. ఒక్క విశాఖలోనే ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్కే బీచ్ లో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు పాల్గొంటారు.మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగమయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఒకేసారి 5 లక్షల మంది యోగా చేయడానికి వీలుగా? వేదికను సిద్ధం చేస్తున్నారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనేక ప్రముఖ యోగా గురువులు, యోగా అభ్యాసకులు వస్తారు. దీనితో పాటు 1000 యోగా పార్కులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. యోగా దినోత్సవం సందర్భంగా 45 నిమిషాల ప్రోటోకాల్‌లో దాదాపు 20 ఆసనాలు ప్రధానమంత్రి చేస్తారు. ఇవి మొదటిసారి యోగా చేసేవారు కూడా సులభంగా చేయగలిగే ఆసనాలుఈ కార్యక్రమంపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధాన కార్యక్రమం ఈసారి విశాఖపట్నంలో జరుగుతుంది. 5 లక్షల మందికిపైగా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## ప్రతి ఫిర్యాదును శాశ్వతంగా పరిష్కరించాలి


**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు.ప్రజలు తీసుకువచ్చిన ఫిర్యాదులను, శాఖధిపతులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారులకు తమ స్వయంగా వచ్చి పరిశీలించి శాశ్వతమైన పరిష్కారాన్ని తీసుకొచ్చే విధంగా చూస్తామని తెలియపరిచారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 14 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 6, ఇంజనీరింగ్ 2 , రెవెన్యూ సంబంధించినవి 2, వైద్య, ఆరోగ్యం 3, ఎస్టేట్ 1 మొత్తం కలిపి 14 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ప్రాజెక్ట్. డాక్టర్ డి చంద్రశేఖర్ తో పాటు చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి. సత్యకుమారి,పి సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ సూపర్ స్పెషాలిటి ప్రవేశ పరీక్షలో డాక్టర్ సత్యవేణి 12 ర్యాంక్



**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల ప్రకటించిన ఆల్ ఇండియా ఎయిమ్స్ సర్జికల్ అంకాలజీ సూపర్ స్పెషాలిటి ప్రవేశ పరీక్షలో గుంటూరుజిల్లా తాడేపల్లిలో నివాసం వుంటున్న డాక్టర్ సత్యవేణి జాతీయ స్థాయిలో 12వ ర్యాంక్ సాధించింది. డాక్టర్ సత్యవేణివిశాఖపట్నంలోని ఆంధ్రమెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్, ఎం.ఎస్.లను 2023 సంవత్సరంలో పూర్తిచేశారు. ప్రస్తుతంఇబ్రహీంపట్నంలోని నిమ్రామెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా పనిచేస్తుండగా సూపరెస్పెషాలిటీలో జాతీయ స్థాయిలో12 ర్యాంక్ సంపాదించింది. ఈ ర్యాంక్ కారణంగా ఈమెకు మంగళగిరిలోని ఎయిమ్స్ తోపాటు ఏదైనా ఎయిమ్స్ లోఎం.సిహెచ్. (అంకాలజీ) చేయడానికి ప్రవేశం లభిస్తుంది. ఈమె భర్త డాక్టర్ మాచర్ల సృష్టి కూడా జాతీయ స్థాయిలోజరిగిన నీట్ సూపర్ స్పెషాలిటి ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ర్యాంక్ సాధించి బెంగుళూరులోని శ్రీ జయదేవ ఇనిస్టిట్యూట్ఆఫ్ కార్డియోవాస్కులర్ సైన్స్ అండ్ రీసెర్చ్ వాస్కులర్ సర్జరీ (ఎం.సిహెచ్.)లో ప్రవేశిస్తున్నారు. వీరిరువురూ తాడేపల్లిలో నివాసం వుంటున్న ప్రముఖ చిత్రకారుడు మాచర్ల బాజ్జీ కోడలు, కుమారుడే.....

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 50 మంది వ్యక్తులకు జరిమానా విధించిన న్యాయస్థానం వారు



**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. వారి అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.
ఈ నేపథ్యంలో ది. సోమవారం 1వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 50 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను గుర్తించారు. వారందరినీ ఏడవ ఆడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (రైల్వే కోర్టు) కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.ఎస్.శర్మ మొత్తం 50 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున రూ.5,00,000/-, జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు పదే పదే సలహా ఇస్తున్నారు.



# నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని జవహర్ నగర్ ప్రజలకు పిలుపు.

● న్యూడెమోక్రసీ జి.అనురాద అధ్యక్షతన జరిగిన శాంతి చర్చల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం. ● ఆకట్టుకున్న పికెఎం పరమేష్, క్రాంతి వెంకటాచారి ఆలపించిన విప్లవ గేయాలు, ● పాల్గొన్న రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు.




**జవహర్ నగర్, జూన్ 16:(వార్తా ప్రభ)**అడవుల్లోని ఖనిజ నిక్షేపాలను, వనరులను కార్పోరేట్లకు కట్టబెట్ట చూసె ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు సోమవారం రోజు డిమాండ్ చేశారు. జూన్-17, 2025, మంగళవారం రోజు, ధర్నా చౌక్, ఇందిరాపార్క్ వద్ద, హైదరాబాద్ లో ఉదయం 10 గంటలకు శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. జూన్-16, 2025 న సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జి.అనురాద అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ సీహెచ్ దశరథ, సిపిఎం వెంకటాద్రి, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డి.స్వరూప, బిఎస్పీ బిర్రు యాకస్వామి, ఇఫ్టూ షేక్ షావలి, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై మల్లేష్, తెలంగాణ జనసమితి భద్రగామి ఆంజినేయులు, రచయిత, కవి ఎస్.కె.మీరా, పికెఎం పరమేష్, పిడిఎం రవిచారి, క్రాంతి వెంకటాచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం యాదయ్య తదితర పార్టీలు, ప్రజాసంఘాలకు చెందిన నేతలు హాజరై సంఘీభావం తెలియజేస్తూ ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి, మావోయిస్టు పార్టీతో బేషరతుగా శాంతి చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు ఇందిరాపార్క్ వద్ద జరిగే మహధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్, అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావు బస్టాండ్ సెంటర్లో పోస్టర్ ఆవిష్కరణలో బాగంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2026, మార్చి చివరికల్లా మావోయిస్టు రహిత భారత్ గా మారుస్తామనే పేరిట కేంద్రంలో నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం అమానవీయ రాజకీయ హత్యలకు పాల్పడుతున్నదని ఎండగట్టారు. అడవిలో ఉన్న ఆదివాసులను అంతమొందించే కుట్రలో బాగమే మావోయిస్టు అనే నెపంతో ఆపరేషన్ కగార్ పేరిట అటు ఆదివాసులను, మావోయిస్టులను గత 17 నెలల్లో సుమారు 550 మందిని పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి అమానుష, చట్టవిరుద్ధమైన హత్యాకాండను ఆపాలని ప్రారంభం నుండి హక్కుల సంఘాలు, బుద్ధిజీవులు, మేదావులు సూచించినప్పటికి నరేంద్రమోదీ, అమిత్ షాల ప్రభుత్వం శాంతి చర్చలకు సిద్దపడక పోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. రాజ్యాంగబద్ద హక్కుల పరిరక్షణలో బాగంగా జీవించే హక్కును కాపాడాల్సిన బీజేపీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా బౌతిక దాడులవైపే మొగ్గుచూపడాన్ని శోచనీయం అన్నారు. అస్సాం, మిజోరాం, త్రిపుర తదితర ఈశాన్య రాష్ట్రాలతో పాటు కాశ్మీర్ సాయుధలతో అప్పటి పాలకులు జరిపిన చర్చల పక్రియను ఎత్తి చూపారు. ఇటీవలే పహల్గాం ఉగ్రవాదులను ఉసిగొల్పిన పాకిస్థాన్ తో చర్చలు జరిపిన ప్రభుత్వం, సమాజంలో నెలకొన్న ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంఘీక విక్షతలు, ఆసమానతలు, దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా మధ్య భారతదేశంలో ఆదివాసుల హక్కులు, అటవీ చట్టాల పరిరక్షణకు పోరాడుతున్న ఈదేశ పౌరులైన మావోయిస్టులతో చర్చలు జరపక పోవడం భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను, చట్టాలను కాలరాయడమేనని స్పష్టం చేశారు. ఇప్పటికైన ఆదివాసులను, మావోయిస్టులను మట్టుబెట్టే ఆపరేషన్ కగార్ 'అంతిమ యుద్దాన్ని' వెటంటనే ఆపాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కాల్పులు విరమణ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని జరుగుతున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం గురించి వివరించారు. సిపిఐ శంకర్, దర్శనం యాదగిరి, ఎన్.నర్సింహులు, ఎల్లయ్య, కుర్మయ్య, నాని, మల్లిక, న్యూడెమోక్రసీ అరుణ, శివబాబు, యాదయ్య, మాస్ లైన్ లక్ష్మీ బాయ్, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, బిఎస్పీ సుప్రీయరెడ్డి, సుజాత తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరలో పికెఎం పరమేష్, క్రాంతి వెంకటాచారి ఆపరేషన్ కగార్ పై స్వయంగా రచించి, ఆలపించిన విప్లవ గేయాలు ప్రజలను, ఉద్యమ సంస్థలకు చెందిన నేతలను, కార్యకర్తలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## జూన్ 19న వికలాంగుల ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు సన్మాన సభ

***జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి వికలాంగులు పెద్ద ఎత్తున తరలిరావాలి : విహెచ్ పి ఎస్, ఎమ్మార్పిఎస్,***



**జవహర్ నగర్, జూన్ 16:(వార్తా ప్రభ)** భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డును పొందిన మంద కృష్ణ మాదిగ కు ఈ నెల 19 హైదరాబాద్ లో వికలాంగుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘన సన్మానం చేయబోతున్నామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పి ఎస్ ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, మేడ్చల్ జిల్లా ఎం.ఎస్.పి అధ్యక్షుడు కేశపాక రామచందర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో అత్యధికంగా వికలాంగులు పెన్షన్ పొందుతున్న రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణలు నిలిచిపోతున్నాయని అన్నారు. దానికి కారణం ఈ రెండు రాష్ట్రాల్లో మందకృష్ణ మాదిగ నడిపిన ఉద్యమ ఫలితమే అని, ఎంతోమంది ముఖ్యమంత్రులు రాజకీయవేత్తలు రాష్ట్రాన్ని పరిపాలించినప్పటికీ వికలాంగుల గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. మంద కృష్ణ మాదిగ వికలాంగులను ఏకం చేసి వి హెచ్ పి ఎస్, సంఘాన్ని స్థాపించి పెన్షన్ల పెంపులకై పోరాటం చేయడం వల్లే ఇవాళ నాలుగు వేల రూపాయల పెన్షన్లు అందుతున్నాయని, వికలాంగులకు ఆత్మస్థైర్యం పెరిగిందంటూ, సమాజంలో గుర్తింపు, గౌరవం లభించిందని అన్నారు. ఇంత సహాయ సహకారాలు అందించిన మంద కృష్ణ మాదిగ వికలాంగులకు ఆత్మబంధువుగా మారారని అన్నారు. అందుకే వి హెచ్ పి ఎస్, జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వికలాంగులను సమీకరించి ఈ నెల 19న హైదరాబాద్ లో పద్మశ్రీ పురస్కారం పొందిన మందకృష్ణ మాదిగ గారికి ఘన సన్మానం చేస్తున్నారని తెలుపుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తెలంగాణ నలుమూలల నుండి వికలాంగులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా నాయకులు కొయ్యాడ వెంకటేష్ మాదిగ మరియు జవహర్ నగర్ ఎమ్మార్పి ఎస్ నాయకులు గండి నర్సయ్య మాదిగ, పరశురాములు మాదిగ, తిరుపతి మాదిగ, శ్రీను మాదిగ, సాయికుమార్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, రమేష్ మాదిగ, అజయ్ మాదిగ, ఐలయ్యమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కైవశం

**- చైర్మన్ గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్ పర్సన్ - 1గా శ్రీలక్ష్మి, వైస్ చైర్మన్ - 2గా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం - అభ్యంతరం తెలిపిన వైసీపీ - ఇది ప్రజా విజయం- ఎమ్మెల్యే వసంత**



**ఇబ్రహీంపట్నం, జూన్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)** కొండపల్లి మున్సిపాలిటీని టీడీపీ కైవశం చేసుకుంది. ఈ మేరకు హై కోర్టు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారి, విజయవాడ ఆర్డీవో కె.చైతన్య సోమవారం ఫలితాన్ని ప్రకటించారు. దీంతో కౌన్సిలర్ లు, టీడీపీ, వైసీపీ నాయకుల మూడున్నరేళ్ల నిరీక్షణకు తెరపడింది. కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సభ్యుల ప్రత్యేక సమావేశం సోమవారం నిర్వహించారు. ఇరుపక్షాల కౌన్సిల్ సభ్యుల సమక్షంలో ప్రిసైడింగ్ అధికారి చైతన్య సీల్డ్ కవర్ ను తెరిచి చదివి వినిపించారు. కోర్టు ఆదేశాల మేరకు సీల్డ్ కవర్ లో ఉన్న ఎన్నికల ఫలితాన్ని ప్రకటించారు. నాడు వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసుకు 15 ఓట్లు లభించగా, టీడీపీ చైర్మన్ అభ్యర్థి చెన్నుబోయిన చిట్టిబాబుకు 16 ఓట్లు లభించాయని ఒక ఓటుతో చైర్మన్ గా చిట్టిబాబు గెలుపొందారని ప్రిసైడింగ్ అధికారి చైతన్య ప్రకటించారు.



వైసీపీ వైస్ చైర్ పర్సన్ - 1 నల్లమోతు లక్ష్మికి 15 ఓట్లు, వైస్ చైర్ పర్సన్ - 2 బాడిశ నాగరాజ కుమారికి 15 ఓట్లు లభించగా, టీడీపీ వైస్ చైర్ పర్సన్ - 1 కరిమికొండ శ్రీలక్ష్మికి 16, వైస్ చైర్మన్ - 2 చుట్టుకుదురు శ్రీనివాసరావుకు 16 ఓట్లు లభించడంతో వారు గెలుపొందినట్లుగా ప్రకటించారు. దీనిపై వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు, కౌన్సిలర్ జోగి రాము అభ్యంతరం తెలిపారు. అప్పటి ఎంపీ కేశినేని నాని ఓటు చెల్లుతుందా? లేదా? అనే విషయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఫలితం ప్రకటించొద్దని, తాము కోర్టుకు వెళ్లేందుకు 24 గంటలు సమయం ఇవ్వాలని వారు కోరారు. నాటి ఎంపీ కేశినేని నాని ఎక్స్ అఫీషియో ఓటు చెల్లుతుందో లేదో తేల్చకుండా ఫలితం ప్రకటించడం సరికాదని వైసీపీ కౌన్సిలర్ మొగిలి దయాసాగర్ అన్నారు. ఈనెల 9వ తేదీ సమావేశం జరుగుతుందని నోటీసు పంపి వాయిదా వేయడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. సీల్డ్ కవర్ ను ఓపెన్ చేసి తమకు అనుకూలంగా అధికార పార్టీ నాయకులు మార్చి ఉండొచ్చని వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు ఆరోపించారు. తమ అభ్యంతరాలు పరిగణలోకి తీసుకుని ఫలితం ప్రకటనను వాయిదా వేయాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేశారు. అధికార పార్టీకి అనుకూలంగా చేయకుండా తమ వాదనలను పరిగణలోకి తీసుకోవాలని ప్రిసైడింగ్ అధికారికి విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రిసైడింగ్ అధికారి చైతన్య స్పందిస్తూ కోర్టు ఆదేశాల మేరకే సీల్డ్ కవర్ లో నిక్షిప్తమైన సమాచారాన్ని చదివి వినిపించానని, అభ్యంతరాలు ఉంటే కోర్టులో తేల్చుకోవాలని తేల్చి చెప్పారు. అయితే కొత్తగా ఎన్నిక నిర్వహించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, ఇప్పుడు ప్రకటించినట్లుగా చైర్మన్, వైస్ చైర్మన్ లతో ప్రమాణ స్వీకారం చేయించాలని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కోరారు. అభ్యంతరాలు ఉన్నవారు కోర్టుకు వెళ్తారని స్పష్టం చేశారు. దీనిపై వైసీపీ కౌన్సిలర్లు స్పందిస్తూ గౌరవ హైకోర్టును కూడా అధికారులు, అధికార పార్టీ నేతలు అవమానించారని, అపహాస్యం చేశారని ఆరోపించారు. ఫలితాలు ఏకపక్షంగా ప్రకటించడం అభ్యంతరకరమన్నారు. దీనిపై హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. అనంతరం వైసీపీ కౌన్సిలర్లు సమావేశం నుంచి వెళ్లిపోగా, మున్సిపల్ చైర్మన్ గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్ పర్సన్ - 1గా కరిమికొండ శ్రీలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ - 2గా చుట్టుకుదురు శ్రీనివాసరావులతో ప్రమాణ స్వీకారం చేయించారు. వారిని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అభినందించారు. టీడీపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైకాపా ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

**● ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణిచివేయడం తప్ప ప్రజలకు చేసిన మేలేమి లేదు ● ఇచ్చిన హామీలను అమలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ● పశ్చిమలో అభివృద్ధి కుంటుపడింది ● నాడు నేను చేసిన శంకుస్థాపనలను నేడు కూటమి నేతలు ప్రారంభిస్తూ శునకానందం పొందుతున్నారు ● చంద్రబాబు హయాంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుంది తప్ప ప్రజా సంక్షేమ పాలన నడవదు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**





**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వైకాపా మీడియా సెల్ రూపొందించిన పుస్తకాన్ని రాష్ట్ర వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సోమవారం పశ్చిమ నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త వెలంపల్లి శ్రీనివాసరావు స్థానిక బ్రాహ్మణ వీధిలో గల తన కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గంలోని వైకాపా నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో చేసిన వైఫల్యాలను ప్రజలకు తెలిసే విధంగా ఈ పుస్తాకాన్ని రూపొందించడం జరిగిందని ఈ పుస్తకం ద్వారా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు జరిగాయనే అంశాన్ని ప్రజలకు వివరించే విధంగా ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు జగన్ అంటే నమ్మకం అనేటువంటి పరిపాలన సాగిందని నేడు చంద్రబాబు అంటే మోసం అనే పరిపాలన సాగుతుందని అన్నారు. చంద్రబాబు చేసే మోసాలను సాక్ష్యాలతో కూడినటువంటి వివరణ ప్రజలకు తెలియజేసేందుకు నడుం బిగించామన్నారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రశ్నించే గొంతును అణిచివేయడం తప్ప ప్రజలకు చేసిన మేలేమి లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన ప్రతిఒక్కరిని అణిచివేసే ప్రయత్నం కూటమి ప్రభుత్వము చేసిందన్నారు ఇచ్చిన హామీలను అమలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వమని దుయ్యబట్టారు. ఈ ఏడాది కాలంలో ఆరోగ్యశ్రీ, రైతుభరోసా, విద్యాదీవెన వంటి ప్రజా సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారన్నారు. లక్ష యాభై వేల కోట్లు రాష్ట్రానికి అప్పు చేసి ఏమి సాధించారని ప్రశ్నించారు. ఒక్క సంక్షేమ పథకమైన అమలు చేసారన్నారు. జగన్ హయాంలో కుల మత ప్రాంత తారతమ్యం లేకుండా సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. నేటి ప్రభుత్వంలో ప్రజలను పట్టించుకుండేటువంటి నాయకులే లేరన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సూన్యమన్నారు. పశ్చిమలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేశారని, ప్రజలను పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. నా హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారమే లేదన్నారు. నాడు తాను చేసిన శంకుస్థాపనలను నేడు కూటమి నేతలు ప్రారంభిస్తూ శునకానందం పొందుతున్నారన్నారు. కూటమి పాలను అణిచివేసే విధంగా ప్రజలతో కలిసి రానున్న రోజులలో పోరాటం చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న విధ్వంసాలను ప్రజలకు తెలిపేందుకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికన్నా కూటమి ప్రభుత్వం దిగి వచ్చి సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని విజ్ఞప్తి చేసారు. చంద్రబాబు హయాంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతుంది తప్ప ప్రజ సంక్షేమ పాలన నడవదన్నారు. అరెస్టులతో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ఆపలేరని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, వైసిపి రాష్ట్ర, జిల్లా మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రి ని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్, జూన్ 16 (వార్తా ప్రభ)** గాంధీ ఆసుపత్రిలో ఇటీవల నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆసుపతిని సందర్శించారు. గత నెల రోజులుగా కరోనా కేసులు దేశవ్యాప్తంగా విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రధాని మోడీ ఆదేశాల మేరకు తెలంగాణలోని నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆసుపత్రిని పరిశీలించారు. కరోనా సమయంలో గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటును పరిశీలించారు. అనంతరం గాంధీ ఆసుపత్రిలోని కొన్ని విభాగాలలో పెరుగుతూ రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గాంధీ ఆస్పత్రి వైద్య యంత్రాంగం నుండి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. సూపరిండెంట్ రాజకుమారితో గాంధీ ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు రోగులకు అందుతున్న వైద్య చికిత్సల గురించి చర్చించారు. ఇటీవల గాంధీ ఆసుపత్రిలో తాగునీటి సరఫరా సరిగా లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూపర్డెంట్ కు సూచించారు. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ లోపం లేకుండా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిటీ స్కాన్, ఎమ్మారై యంత్రాలు పనిచేసే విధంగా చూడాలని రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## 35 మంది యువకులు బీజేపీలో చేరిక



**ఇబ్రహీంపట్నం, జూన్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నానికి చెందిన మోకా సంజయ్ వర్మతో పాటు 35 మంది యువకులు సోమవారం బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, మైలవరం నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల) సమక్షంలో వారు పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, ప్రధాన కార్యదర్శి దాము భవాని, కూనాల యుగంధర్, సేనాపతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆలయ భద్రత విషయంలో రాజీ పడవద్దు

**స్పెషల్ ప్రొటెక్షన్ పోలీస్ సిబ్బందితో ఈవో శీనానాయక్**



**విజయవాడ పశ్చిమ జూన్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రసిద్ధ పుణ్య క్షేత్రం,రాష్ట్రంలో రెండవఅతి పెద్ద దేవస్థానమైన ఇంద్రకీలాద్రి భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకుండా భక్తి శ్రద్ధలతో విధులు నిర్వర్తించాలని స్పెషల్ ప్రొటెక్షన్ పోలీస్ సి బ్బందిని దేవస్థానం ఈవో వి.కె. శీనానాయక్ కోరారు.సోమవారం ఉదయం దేవస్థానం లో విధులు నిర్వర్తించడానికి వచ్చిన కొత్త బ్యాచ్ స్పెషల్ ప్రొటెక్షన్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఇంద్రకీలాద్రి ప్రధాన ఆలయం,ఆభరణాల స్ట్రాంగ్ రూమ్ లతో పాటు ప్రాముఖ్యం గల ప్రదేశాలలో భద్రత పెంచాలనే ప్రణాళిక ఉందని పేర్కొన్నారు.ఆలయంలో విధుల్లో ఉన్నప్పుడు మొబైల్ ఫోన్ వాడకూడదని, సూపర్ వైజర్ వద్ద అత్యవసరపరిస్థితి నిమిత్తం మొబైల్ అనుమతించబడుతుందని, సిబ్బంది సహకరించాలని ఈవో శీనానాయక్ కోరారు.ఆధ్యాత్మిక క్షేత్రమైన దుర్గమ్మ ఆలయంలో అటు భక్తులను గౌరవంగా, సిబ్బందితో సమన్వయంతో వ్యవహరించాలని, బయట ప్రదేశాల్లో విధులు నిర్వర్తించడం కన్నా దేవాలయంలో విధులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్. పి ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ పాకా సత్యనారాయణను కలిసిన గౌడ సంఘ నేతలు



**కైకలూరు జూన్ 16(వార్త ప్రభ)** ఇటీవల రాజ్యసభ సభ్యులు గా ప్రమాణం స్వీకారం చేసిన పాకా సత్యనారాయణ ను సోమవారం భీమవరం పట్టణంలోని ఆయన నివాసం వద్ద రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా ఎంపికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఎంపీ ని కలిసినవారిలో రాష్ట్ర నాయకులు పరసా ఏడుకొండలు, కైకలూరు నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు, చేబ్రోలు శ్రీనివాస్,బొర్రా సత్యనారాయణ, మారగాని గణపతి, దాసరి శ్రీనివాస్,కట్టా అంజయ్య,వీరంకి సత్యనారాయణ, నితిన్ సామ్రాట్, అనగాని వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం

**పుస్తకాన్ని విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్**



**కైకలూరు జూన్ 16 (వార్తా ప్రభ)**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే డి.ఎన్.ఆర్"జగన్ అంటే నమ్మకం %-% చంద్రబాబు అంటే మోసం, అనే పుస్తకాన్ని ఆయన ఈ రోజు విడుదల చేశారు.ఈ పుస్తకంలో 2014 నుండి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జరిగిన పరిణామాలు, చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాలు, వైఎస్సార్ జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన మంచి కార్యక్రమాలను, ఇప్పుడు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. ముఖ్యంగా ప్రజలకు ఇచ్చిన హామీలను చంద్రబాబు ఎలా అమలు చేయలేదో, జగన్ ఎలా నిబద్ధతతో ఇచ్చిన హామీలను అమలు చేయడం జరిగిందో వివరంగా ఈ పుస్తకంలో విశ్లేషించారు.పుస్తక విడుదల కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్ మాట్లాడుతూ %-% "నిజమైన నాయకుడు ప్రజల బాగోగులు చూసేవాడే. జగన్ మొక్కుబడి కాదు, మమకారంతో పాలించే నేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.ఈ పుస్తకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు బయటకు వస్తాయని, జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు నాయుడు అంటే మోసమని ప్రజలందరికీ తెలుస్తుందని అన్నారు.

# కాటమరాజు, గంగాభవాని దేవస్థాన అభివృద్ధికి భక్తుల సహకారంతో చర్యలు..

● శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం కమిటీనీ విస్తుత పరుస్తూ ట్రస్ట్ చైర్మన్ గుమ్మ గంగరాజు యాదవ్ దేవస్థాన ముఖ్యుల మధ్య వెల్లడి



**మార్కాపురం,జూన్ 16 (వార్తాప్రభ) :** శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థాన కమిటీ ముఖ్య సమావేశం మార్కాపురంలోని బీసీ భవన్ లో ఈరోజు ఉదయం 11 గంటల నుంచి నిర్వహించారు. బిలిఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ మాట్లాడుతూ కాటంరాజు గంగాభవాని దేవతల ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల యాదవ సోదరులు భక్తుల యొక్క సహకారం తీసుకోవాల్సిన అవసరం ఉందని తమ వంతు వాటాగా ఒక కోటి రూపాయలు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి జమ చేస్తే మరో రెండు కోట్ల రూపాయలు ఆ శాఖ వారు కేటాయిస్తారని తాను సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపారని తెలిపారు. ప్రత్యేకంగా యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం ప్రాంతాల యాదవ భక్తుల యొక్క సంపూర్ణ సహకారాలు కాటంరాజు గంగాభవాని దేవతల భక్తుల పూర్తి స్థాయి సహాయ సహకారాలతో నభూతో న భవిష్యతి అన్న రీతిలో ఆలయ నిర్మాణాన్ని చేపట్టేందుకు అనుభవజ్ఞులైనటువంటి సిద్ధాంతుల యొక్క సలహాలతో ముందుకు వెళ్తామని తెలియజేశారు. అన్ని ప్రాంతాల వారి యొక్క ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ కాటంరాజు ఆలయ కమిటీలో వివిధ హోదాల్లో స్వచ్ఛందంగా సేవలు అందించే వారిని గుర్తించి పదవుల పంపిణీ చేస్తామని తెలియజేశారు. ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి కాటంరాజు స్వామి భక్తులనే కాక ఇటీవల కాలంలో కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి విచ్చేయుచున్నటువంటి భక్తుల యొక్క సహకారాన్ని కూడా పొందాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. ఆలయం వద్ద ఇప్పటికే 25 లక్షలు రూపాయలతో నిర్మించినటువంటి భోజనశాల చూసినటువంటి యాత్రికులు అక్కడ ఉన్నటువంటి వసతులకు మెచ్చి తాము కూడా ఇటువంటి భోజనశాల నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తామని ప్రకటించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని తెలిపారు... శ్రీ కాటమరాజు ఆలయ పరిసరాల్లో ఉన్నటువంటి శివ ఆలయానికి తాను ఇచ్చినటువంటి వెండి నాగాభరణాన్ని కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజుకు అందజేస్తున్నానని దానితో పాటే స్వామివారికి చెందిన కొన్ని వెండి వస్తువులను కూడా చైర్మన్ కు అందజేసి త్వరలో నూతన కమిటీ అకౌంట్ ని ఓపెన్ చేసి సదరు బ్యాంకులో లాకర్ ను కూడా తీసుకుని స్వామి వారికి ఉన్నటువంటి వివిధ వెండి వస్తువులను అందులో ఉంచాలని సలహా ఇవ్వడమైనది. అదే తరహాలో మార్కాపురం డివిజన్లో ఉన్నటువంటి పలువురు పెద్దల వద్ద స్వామివారికి చెందినటువంటి ఎలాంటి వెండి వస్తువులు బంగారు వస్తువులు ఉన్న నగదు ఉన్న ఆలయ కమిటీ వారికి అందజేసి తగు రసీదు పొందవలసినదిగా మరియు అట్లు చేర్చినటువంటి వస్తువులను బ్యాంకు లాకర్ లో ఉంచవలసినదిగా కమిటీలో తీర్మానం చేసి ఉన్నందున వస్తువులు తమ దగ్గర ఉన్న వారు అన్యధా భావించక అప్పగించవలసిందిగా మనవి చేయుచున్నాము.. ఈరోజు జరిగినటువంటి ఈ సమావేశంలో తమకు సేవ చేసే అవకాశం ఉంటే తగిన పదవులు ఇవ్వమని అడిగి ముందుకు వచ్చిన వారికి చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ నియామక పత్రాలను అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శులు గా బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, రియల్ ఎస్టేట్ మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులుగా పాముల పోలురాజు యాదవ్, గంగుల ఎల్లయ్య యాదవ్, బండి రాజగోపాల్ యాదవ్, మెట్ల చెంచయ్య యాదవ్, ఈర్ల ఎర్రయ్య యాదవ్, పాముల పోలురాజు యాదవ్ (ఆర్మీ) లను నియమించడం జరిగింది. మరియు కార్యనిర్వహక కార్యదర్శులుగా గుమ్మ బాలనాగయ్య యాదవ్ లాయర్, నక్కా శ్రీను యాదవ్, లను నియమించగా కార్యదర్శులుగా కాయ కాకుల శ్రీనివాసులు యాదవ్, భక్తుల కృష్ణమూర్తి యాదవ్, ఓ లక్ష్మీనారాయణ యాదవ్, బోరి గొర్ల గాలయ్య యాదవ్, అంగిరేకులు ఆదినారాయణ యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్, రాగాల ఈశ్వర్ కుమార్ యాదవ్, ఈర్ల రాజశేఖర్ యాదవ్, యానా వెంకటేశ్వర్లు యాదవులను నియమించడం జరిగింది. అదేవిధంగా కమిటీ కార్యవర్గ సభ్యులుగా చేతుల శ్రీనివాస్ యాదవ్ (ఆర్టీసీ), ముంగమూరి వెంకట్ నారాయణ యాదవ్, పోలయ్య యాదవ్, గొర్ల పెద్దరామయ్య యాదవ్, బుర్రి బుల్లెట్ శ్రీను యాదవ్, గుమ్మ అంకయ్య యాదవ్, తోకల ఎల్లయ్య యాదవ్ లను నియమించడం అయినది అదేవిధంగా ఆలయ కమిటీ గౌరవ సలహాదారులుగా మూఢమంచు కొండ గురువయ్య యాదవ్, రాజగుర్ల పిచ్చయ్య యాదవ్, కాకర్ల శ్రీనివాసులు యాదవ్, గుమ్మ ఎల్లేష్ యాదవ్, బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, కేతన్ శ్రీనివాసులు యాదవ్, నాలి కొండయ్య యాదవ్, అడక రాజగోపాల్ యాదవ్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు యాదవ్ లను ఏర్పాటు చేయడమైనది.

# నాణ్యతతో అర్జీల పరిష్కారం ఉండాలి...

● పునరావృతం కాకుండా సమస్య పరిష్కరించాలి.. ● జిల్లాలో 157 అర్జీల నమోదు.. ● జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ





**విజయవాడ, జూన్ 16 (వార్తాప్రభ) :** నాణ్యతతో అర్జీలకు పరిష్కారం చూపాలని, పునరావృతం కాకుండా సమస్యను పరిష్కరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో అధికారులు సిబ్బంది నుండి సమాచారం సేకరించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు ఏ స్థాయిలోను పునరావృతం కాకూడదని, సమస్య పరిష్కారంతో అర్జీదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పని చేసి ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాన్ని నెరవేర్చాలని అన్నారు. ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని అర్జీలను ఆడిటింగ్ చేయడం జరుగుతుందన్నారు. అర్జీల పరిష్కారంపై నిర్లక్ష్యం తగదన్నారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆశతో వచ్చే అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం చూపాలని, ప్రతి సమస్యను శ్రద్ధగా విని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 45, పోలీస్ శాఖకు 19, ఎంఎయుడి 17, విద్య 16, ఏపిఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్ 10, డిఆర్‌డిఏ 9, పౌరసరఫరాలు 4, ఏపీసీపీడీసీఎల్ 3, హెల్త్ 3, పంచాయతీరాజ్ 3, ఆర్అండ్‌బి 3, ఆర్‌డబ్ల్యుఎస్ 3, కళాశాల విద్య 2, విభిన్నప్రతిభావంతులు 2, గ్రామ వార్డు సచివాలయం 2, ఇంటర్మీడియట్ 2, మార్కెటింగ్ 2, గనులు మరియు భూగర్భ 2, రిజిస్ట్రేషన్ 2, నైపుణ్య అభివృద్ధి 2, సర్వే 2, వ్యవసాయం, బ్యాంకు రిటైలింగ్, కో%-%ఆపరేటివ్, మెప్మాకు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 157 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 42 అర్జీలను స్వయంగాను 115 అర్జీలను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. అర్జీల స్వీకరణలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కొండాపూర్ బీసీ మహిళా అధ్యక్షురాలుగా విజయ లక్ష్మీ





**హైదరాబాద్, జూన్ 16 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ కమిటీ నిర్మాణం క్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొన్నారు. బీసీ కులాల, బీసీ సంఘాల ఐకమత్యం కొరకు రాజ్యాధికార సాధనలో భాగంగా గ్రామ గ్రామాన పట్టణాల్లోనూ ప్రతి కాలనీలో బిసి సంఘాలు కమిటీలు ఏర్పాటు చేసే క్రమంలో కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ బీసీ ఆఫీసులో కొండాపూర్ డివిజన్ బీసీ మహిళా సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. విజయలక్ష్మి ని కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలిగా నియామకం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి బి కృష్ణ, మియాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ మరియు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మరియు నర్సింగ్ ముదిరాజ్ , వికారాబాద్ జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్, సాయిలు, మహిళా కోఆర్డినేటర్ లలితారాణి నూతనంగా నియమితులైన విజయలక్ష్మి మహిళా సంఘాలు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణా నదిలో గల్లంతైనా ఫణి కుమార్ మృతదేహం లభ్యం..



**ఘంటసాల/అవనిగడ్డ,జూన్ 16 (వార్తాప్రభ) :** ఘంటసాల మండలం శ్రీకాకుళం వద్ద కృష్ణానదిలో ప్రమాదవశాత్తు గల్లంతైనా గ్రామానికి చెందిన ఆత్కూరి ఫణి కుమార్ (22) మృతదేహం లభ్యమైంది. గ్రామం లో తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం గ్రామానికి చెందిన ఆత్కూరి ఫణి కుమార్ ఆదివారం ప్రమాదవశాత్తు కృష్ణా నదిలో పడి గల్లంతు కాగా సమా చారం అందుకున్న ఎస్సై ప్రతాప్ రెడ్డి స్థానికులతో కలిసి పడవల మీద గాలింపు చేపట్టారు. ఫణి కుమార్ ఆచూకీ లభ్యం కాకపోవడంతో సోమ వారం ఎస్డిఆర్ఎఫ్ బృందాలను రప్పించి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కృష్ణానదిలో గల్లంతైన ఫణి కుమార్ మృతదేహం ఆచూకీ లభ్యం కావడంతో ఒడ్డుకు చేర్చారు. పంచనామా అనంతరం ఫణి కుమార్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు.

# యాదవ బజారు నందు వున్న ముత్యాలమ్మకు మల్లెల ఉత్సవం



**పెనుగంచిప్రోలు, జూన్ 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో యాదవ బజారున వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం రాత్రి మల్లెపూల ఉత్సవం అర్చకులు పరాంశం సీతారా మచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు, మల్లెపూలతో అమ్మవా రిని విశేషంగా అర్చకులు అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులు కమిటీ సభ్యుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు..

# ఉపాధ్యాయురాలికి ఘన సత్కారం..



**ఆగిరిపల్లి,జూన్ 16 (వార్తాప్రభ) :** ఇటీవల జరిగిన బదిలీల్లో ఆగిరిపల్లి మండలం సర్నాల గూడెం పాఠశాలనుండి రాజవరం పాఠశాలకు బదిలీ కాబడిన ఉపాధ్యాయుని వొడుగు ఇందుమతి ని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. గత 8 సంవత్సరముల నుండి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఎంతగానో కృషి చేసి ఏకోపాధ్యాయ పాఠశాలలో 2వ పోస్టు రావటానికి కృషి చేశారు. సమీప గ్రామాలనుండి కూడా విద్యార్థులను తన ద్విచక్ర వాహనంపై తీసుకు వచ్చేవారు. అంతే కాక పాఠశాలలోని విద్యార్థులకు నవోదయ కోచింగ్ కూడా ఇస్తూ ఆ సీట్లు రావటానికి కృషి చేస్తున్నారు. ఇలాంటి మంచి ఉపాధ్యాయుని బదిలీ పై వెళ్ళటం గ్రామానికి తీరనిలోటని గ్రామస్తులందరూ పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకొని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని పిల్లల భవిష్యత్ కు మంచి బాటలు వేయాలని ఎంఈఓ.-2 కె. ఆనందబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ బీను ,ప్రధానోపాధ్యాయులు జె. జ్ఞాన సుందరం ,గ్రామ పెద్దలు జమదజ్ని ,తాడి అర్జునరావు ,జంగం అంజయ్య,శౌరి సుబ్బారావు ,మార్యువిద్యర్డుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందుమతి కి వీడ్కోలు పలికారు.

# ప్రభుత్వ భూములు భూమిలేని పేదలకు పంచాలి


- వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**ఆగిరిపల్లి, జూన్ 16 (వార్తాప్రభ) :** కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, మండలంలో అన్యాక్రాంతమైన అసైన్డ్, సీలింగు, ప్రభుత్వ పోరంబోకు, హెచ్ ఓ, పీ డబ్ల్యూ డి, భూములను రెవెన్యూ శాఖ స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలందరికీ పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆగిరిపల్లి మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ముందుగా ఆగిరిపల్లి ప్రజా సంఘాల(సుందరయ్య) కార్యాలయం నుండి ర్యాలీగా హై స్కూల్ సెంటర్ మీదగా తాసిల్దార్ కార్యాలయం చేరుకోవడం జరిగింది. ర్యాలీలో పేదల భూములు పేదలకే పంచాలి, ప్రభుత్వ భూములు రెవెన్యూ శాఖ స్వాధీనం చేసుకోవాలి, భూమిలేని పేదలందరికీ భూమి పంచాలినే నినాదాలు చేశారు. అనంతరం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా ఏలూరు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ హాజరైనారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని తెలిపారు. పపాతిక 30 ఏళ్ల నుండి పేదలు ఈ భూముల కోసం పోరాడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని దుయ్యబట్టారు. భూస్వాములు కొమ్ముకాస్తూ పేదల భూములను భూస్వాములు అప్పచెప్పేలా రెడ్ కార్పెట్ పరిచి ఆహ్వానిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ చట్టాలు పేదల కోసమా? లేదా కార్పొరేట్ భూస్వాములకా? అధిపతుల కోసమా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ మండలంలో అసైన్డ్, సీలింగ్, ప్రభుత్వ పోరంబోకు, హెచ్ ఓ, పీడబ్ల్యుడి తదితర భూములను భూస్వాముల నుండి స్వాధీనం చేసుకోవాలన్నారు. అక్రమంగా, దర్జాగా, చట్ట విరుద్ధంగా ఈ భూములను అనుభవిస్తున్న వారిపై పట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదల భూములు భూస్వాములు ఆక్రమించుకుంటే రెవెన్యూ శాఖ అధికారులు మొద్దు నిద్రపోతున్నారని విమర్శించారు. స్వయంగా మంత్రి గారి ఇలకాలోని పేదలకు న్యాయం జరగటం లేదని విమర్శించారు. మండలంలో చిన్న ఆగిరిపల్లి, వట్టిగుడిపాడు, సూరవ రం, తోటపల్లి, అడవినెక్కలం తదితర గ్రామాల్లో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు, అటవీ భూములు భూస్వాముల కనుసనల్లో ఉన్నాయని తెలిపారు. ఒక్క చిన్న ఆగిరిపల్లి గ్రామంలోనే సుమారు 592.15ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని వాటిని వెంటనే రెవిన్యూ శాఖ స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలందరికీ పంచాలని డిమాండ్ చేశారు. చిన్నగిరిపల్లి గ్రామంలో ఏ డబ్ల్యుడి భూములు 21.54 ఎకరాలు, హెచ్ ఓ భూములు 28.71 ఎకరాలు, కొండ పోరంబోకు భూములు 532 ఎకరాలు, అసైన్మెంట్ 8.38 ఎకరాలు ఉన్నాయని ఇవన్నీ భూస్వాముల చేతుల్లోనే ఉన్నాయని మండిపడ్డారు. ఈ భూముల కోసం పేదలు, దళితులు ఏళ్ల తరబడి ఎదురు చూడటం తప్ప నేటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న కాలంలో అన్ని ప్రజాసంఘాలు కలుపుకొని ఈ భూముల కోసం పోరాడుతామని, భూమిలేని పేదలకు భూమి పంచెంతవరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ ధర్నాకు మద్దతుగా సిఐటియు జిల్లా నాయకులు జి.రాజు, రైతు సంఘం నాయకులు పాపారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సత్తు కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక కర్షక ఐక్యతతో మండలంలోని ప్రభుత్వ భూములు స్వాధీనం కోసం పోరాటం చేయాలి అన్నారు. ఈ పోరాటంలో పేదల పక్షాన రైతులు, కార్మికులు అండగా ఉంటారని తెలిపారు. భూములు సాధించుకునే వరకు ఐక్యంగా ఉండాలని ఐక్య ఉద్యమాలతో భూములు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రెవిన్యూ, సంబంధిత అధికారులు సిద్ధ శుద్ధితో పనిచేసే పేదలకు న్యాయం చేయాలని, పేదల కోరికలు నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో పేదలు, రైతులు, కార్మికులు అందరూ ఐక్యంగా చిన్న ఆగిరిపల్లి పేదలు దళితులకు అండగా ఉంటారని రానున్న కాలంలో జరిగే పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అర్జున్ రావు, కుమారి, మేరీ, సుబ్బారావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ఫాంట్స్ రూపకల్పనకు బుద్ధప్రసాద్ కృషి అపూర్వం..

- కస్తూరి విజయం పబ్లికేషన్స్ సహ వ్యవస్థాపకులు సుధీర్ రెడ్డి పామిరెడ్డి కితాబు.
- మండలి ఫాంట్ ద్వారా వంద దేశాల్లో ప్రచురణలు.



**అవనిగడ్డ,జూన్ 16 (వార్తాప్రభ) :** తెలుగు ఫాంట్స్ రూపకల్పనకు ఉమ్మడి రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులుగా మండలి బుద్ధప్రసాద్ కృషి అపూర్వమని మలేషియా కస్తూరి విజయం పబ్లికేషన్స్ సహ వ్యవస్థాపకులు సుధీర్ రెడ్డి పామిరెడ్డి అన్నారు. అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధప్రసాదును ఆయన మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి తెలుగు వెలుగు పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలోనే తెలుగు గూగుల్ ఫాంట్స్, స్పెల్ చెకర్ అవసరాన్ని దూరదృష్టితో బుద్ధప్రసాద్ గుర్తించి అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సహకారంతో తెలుగు గూగుల్ ఫాంట్స్ తయారు చేయించి గూగుల్ సహకారంతో వినియోగంలోకి తెచ్చారన్నారు. నాటి ఫాంట్స్ లో ఒకటైన మండలి ఫాంట్ ద్వారా తమ పబ్లికేషన్ ద్వారా నాలుగు సంవత్సరాల నుండి 125 పుస్తకాలు వంద దేశాల్లో ప్రింట్ ఆన్ డిమాండ్ పద్ధతిలో తెలుగు రచనలు, పరిశోధనాత్మక గ్రంధాలు, కవితలు ప్రచురిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ ఆయనను ఘనంగా సత్కరించారు.

# ప్రణాళిక బద్ధంగా నిర్దేశించిన సూర్య ఘర్ లక్ష్యాలను సాధించేందుకు నిబద్ధతతో పనిచేయాలి

● లక్ష్యసాధనలో పురోగతి సాధించాలి ● ఇచ్చిన టార్గెట్ సకాలంలో పూర్తి చేయాలి




**నూజివీడు,జూన్ 16 (వార్తాప్రభ) :** ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు సూర్య ఘర్ విద్యుత్ సర్వీసులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఈ ఈ ఎ. పోతురాజు సంబంధిత అధికారులు ఆదేశించారు. నూజివీడు మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి ఆదేశాల మేరకు మంత్రి ప్రధాన కార్యదర్శి ప్రకాశరావు,మండల అభివృద్ధి అధికారులు, విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్, మెప్మా సిబ్బంది, మండల విద్యా శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సూర్య ఘర్ విద్యుత్ సర్వీస్ లు త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు, ఈ పథకం అన్ని వర్గాల వారికి వర్తిస్తుందన్నారు,ఈ పథకంలో 40 శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుందన్నారు, ఒక కిలో వాట్స్ కి గాను రూ,75 వేలు ఖర్చు కాగా ప్రభుత్వం సుమారు రూ,45 వేల వరకు రాయితీ వర్తిస్తుందన్నారు లబ్ది దారుడు కేవలం రూ,30 వేలు కడితే సర్వీస్ లభిస్తుందన్నారు, దీన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు,ప్రభుత్వం మన నియోజకవర్గానికి ఇచ్చిన 10 వేల సర్వీసులు త్వరలో పూర్తి చేయాలని అధికారులకు ఓ ఎస్ టి ప్రకాశరావు సూచించారు. ఎస్, ఎస్, టి, సామాజిక వర్గానికి ఒక కిలో వాట్స్ ఉచితంగా అందించే ఆలోసనలో ఉన్నట్లు త్వరలో అమలు చేస్తామన్నారు, బి, సి, వర్గానికి అదనంగా రూ,20 వేలు అదనంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు, ఒక్కసారి ఈ సోలార్ సర్వీస్ తీసుకుంటే జీవితాంతం విద్యుత్ ఫ్రీగా పొందవచ్చని షరతులు వర్తిస్తాయన్నారు, ఒక కిలో వాట్స్ సర్వీస్ తీసుకొన్న వారు సుమారు 141 యూనిట్స్ విద్యుత్ ప్రతీ నెలా వినియోగించుకోవచ్చన్నారు, ఈ పథకాన్ని సామాన్యులకు అందించడానికి వారిలో అవగాహన కల్పించడానికి అధికారులంతా సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యుత్, మెప్మా, మండల అభివృద్ధి అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు అందరూ సమన్వయంతో పని చేసి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలు ఒక ప్రణాళికా బద్దంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు, సచివాలయ, సిబ్బంది, మండల అధికారులు, విద్యుత్ అధికారులు తరచూ సమీక్షా సమావేశాలు నిర్వహించాలని తద్వారా సామాన్య ప్రజలకు ఈ పథకం పై అవగాహన కలిగి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలు సాదించవచ్చన్నారు, ప్రభుత్వం ఇచ్చే ప్రతీ యొక్క సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వ ఉద్యుగులంతా సమన్వయంతో సోదర భావంతో పని చేయడం ద్వారా ఇచ్చిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయవచ్చన్నారు, కార్యక్రమంలో విద్యుత్ ఈ ఈ, సోమరాజు, మంత్రి కార్యదర్శి ప్రకాష్ రావు,,నూజివీడు మండల అభివృద్ధి అధికారి, నూజివీడు నియోజకవర్గ మెప్మా, విద్యుత్, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188